అందెశ్రీకి హనుమకొండ బార్ ఘనంగా నివాళి






PCW

తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd



అందెశ్రీకి అక్షర నివాళులు!






Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 318 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 11 నవంబర్ 2025


# ఢిల్లీ ఎర్రకోట వద్ద భారీ పేలుడు

- కారులో పేలుడు పదార్థాలను రిమోట్‌తో పేల్చివేత
- 8మంది మృతి..పలువురికి గాయాలు
- ఢిల్లీలో రెడ్ అలర్ట్ ప్రకటించిన పోలీసులు
- ముమ్మరంగా గాలింపు చర్యలు









## నేడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

**పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి**

**పోలింగ్ కేంద్రాలకు తరలిన ఎన్నికల సిబ్బంది**

**డ్రోన్ల ద్వారా పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ**

**హైదరాబాద్,10 (పిసిడబ్ల్యూ న్యూస్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో మొత్తం 4 లక్షల 1,365 మంది ఓటర్లు ఉన్నారు. 58 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. ఎన్నికల కోసం 407 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో నాలుగు ఈవీఎంలను ఏర్పాటు చేశారు. మిగతా2లో...



## నేడు బీహార్‌లో రెండోదశ ఎన్నికలు


**122 స్థానాలకు రెండో దశలో పోలింగ్**

**అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం**

**పాట్నా,నవంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** బీహార్‌లో రెండో దశ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సర్వం సిద్ధమైంది. మొదటి దశలో 121 స్థానాల్లో పోలింగ్ జరుగగా.. మిగిలిన 122 స్థానాలకు రెండో దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఈ దశలో మొత్తం 1302 మంది అభ్యర్థులు తమ భవితవ్యాన్ని పరీక్షించుకోనున్నారు. సుమారుగా 4 కోట్ల మంది ఓటర్లు వారి గెలుపోటములను నిర్ధారించనున్నారు. రెండో దశలో భాగంగా పశ్చిమ చంపారన్, తూర్పు చంపారన్, సీతామర్హి, మధుబని, సుపౌల్, అరేరియా, కిషన్‌గంజ్ తదితర జిల్లాల్లో పోలింగ్ జరుగనుంది. పోలింగ్ నేపథ్యంలో అధికారులు కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు చేశారు. మొత్తం 4 లక్షల మంది పోలీసులు, పారా మిలిటరీ బలగాలను ఇందుకు వినియోగించారు. మిగతా2లో...

## మాయమైన మనిషి అందెశ్రీ

- తిరిగిరాని లోకాలకు వెళ్లిన తెలంగాణ గొంతుక
- అస్వస్థతతో తెల్లవారు జామున కన్నుమూత
- తెలంగాణ గొంతుకగా పాటలతో ఉత్తేజ పరిచిన స్వరం
- తెలంగాణ గీతంగా అందెశ్రీ జయ..జయహే తెలంగాణ
- తీవ్ర విచారం వ్యక్తం చేసిన రేవంత్, కెసిఆర్, చంద్రబాబు
- పోలీస్ లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం




## ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం

**గడువులోగా విచారించని స్పీకర్**

**మరోమారు సుప్రీం గడప తొక్కిన బిఆర్ఎస్**

**న్యూఢిల్లీ,నవంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైంది. ఫిరాయింపు ఎమ్మెల్యే అనర్హత పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు ముగిసినా, ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఈ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను త్వరగా విచారణకు స్వీకరించాలని అభ్యర్థించింది. ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై జూలై 31న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని మిగతా2లో...



## అత్యాధునికంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్

- శంషాబాద్ విమానాశ్రయం తరహాలో ఆధునీకరణ
- రూ.715 కోట్లతో రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు
- స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు ఏర్పాటు
- రైల్వేస్టేషన్ కోసమే ప్రత్యేకంగా 2 సబ్‌స్టేషన్ల నిర్మాణం
- ప్రత్యేకంగా 5 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్లాంటు ఏర్పాటు
- ఆధునీకరణ పనులను పరిశీలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి




**హైదరాబాద్,నవంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** శంషాబాద్ విమానా శ్రయం మాదిరిగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను తీర్చిదిద్దుతున్నామని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అత్యాధునిక సౌకర్యాలతో అధునాతనంగా రూపుదిద్దుకోబోఓతోందని అన్నారు. వచ్చే ఏడాది డిసెంబర్‌లోగా ఆధునీకరణ పూర్తవుతుందని అన్నారు. సోమవారం సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులను పరిశీలించిన అనంతరం.. మీడియాతో ఆయన మాట్లాడారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌ను మెట్రో మార్గంతో అనుసంధానం చేస్తున్నట్లు చెప్పారు. రూ.715 కోట్లతో మిగతా2లో...



## ఎర్రకోట వద్ద పేలుడు ఘటన

**- ఆరా తీసినా ప్రధాని మోడీ**

**న్యూఢిల్లీ,నవంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎర్రకోట సమీపంలో చోటుచేసుకున్న పేలుడు ఘటనపై ప్రధాని మోదీ ఆరా తీశారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. మరోవైపు, ఈ పేలుడు ఘటనకు సంబంధించిన వివరాలను దిల్లీ పోలీస్ కమిషనర్ వెల్లడించారు. సాయంత్రం 6.52 గంటలకు ఓ వాహనం ఎర్రకోట సమీపంలోని రెడ్ సిగ్నల్ వద్ద వచ్చి మిగతా2లో...

## అందెశ్రీ మృతికి పవన్ కళ్యాణ్ సంతాపం




**అమరావతి, 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రముఖ తెలుగు సాహితీవేత్త, గేయ రచయిత అందెశ్రీ మరణం బాధాకరమని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ జననీ మిగతా2లో...

## విద్యారంగానికి పునాదులు వేసిన మౌలానా

**- ఆజాద్ జయంతి సందర్భంగా స్మరించుకున్న రేవంత్**

**హైదరాబాద్,నవంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రిగా పని చేసి దేశ విద్యా రంగానికి పునాదులు వేసిన ఘనత మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కే దక్కుతుందని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. మౌలానా జయంతి సందర్భంగా విద్యారంగ ప్రగతికి ఆయన చేసిన సేవలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. మహనీయుడి జయంతి రోజునే నవంబరు 11న జాతీయ విద్యా దినోత్సవం

మిగతా2లో...



## జూబ్లీహిల్స్‌లో విచ్చలవిడిగా మద్యం..డబ్బుల పంపిణీ

**ఆధారాలతో ఇసికి ఫిర్యాదు చేసిన బిఆర్ఎస్**

**చర్యలు తీసుకోవాలన్న ఎమ్మెల్యే హరీష్ రావు**

**హైదరాబాద్,నవంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇష్టారాజ్యంగా మద్యాన్ని ప్రవహింపజేస్తూ, విచ్చలవిడిగా డబ్బులు పంపిణీ చేస్తుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. లక్షకు పైగా చీరలు, మిక్సీ గ్రైండర్లను పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. వీటన్నింటికీ సంబంధించిన ఫొటోలు, వీడియో ఆధారాలను ఎలక్షన్ కమిషన్‌కు సమర్పించామని తెలిపారు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని

మిగతా2లో...



# ఢిల్లీ ఎర్రకోట వద్ద భారీ పేలుడు

**న్యూఢిల్లీ, 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశ రాజధాని ఢిల్లీలో భారీ పేలుడు సంభవించింది. ఎర్రకోట మెట్రో స్టేషన్ గేట్ నంబర్ 1 వద్ద పార్కింగ్ స్థలంలో నిలిపి ఉంచిన ఓ కారులో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 8 మంది మృతి చెందగా 24 మంది గాయ పడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఎల్ఎన్జేపీ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. మృతుల సంఖ్య పెరిగే ప్రమాదం ఉంది. పేలుడు ధాటికి మృతదేహాలు ఛిద్రమయ్యాయి. సోమవారం సాయంత్రం 6.55 గంటలకు పేలుడు సమాచారం అందినట్లు అగ్నిమాపక శాఖ ప్రకటించింది. ప్రమాదం అనంతరం ఏడు అగ్నిమాపక వాహనాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. పేలుడు నేపథ్యంలో ఢిల్లీలో పోలీసులు హైఅలర్ట్ ప్రకటించారు. ఢిల్లీ పోలీసు విభాగానికి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం సహా క్లూస్ టీమ్ ఘటనా స్థలికి చేరుకున్నాయి. ప్రమాదం అనంతరం స్థానికంగా భీతావహ వాతావరణం నెలకొంది. పేలుడు ధాటికి చుట్టుపక్కనే ఉన్న పలు కార్లు, ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. కారులో ఉంచిన పేలుడు పదార్థాలను దూరం నుంచి ఎవరైనా రిమోట్ కంట్రోల్ సాయంతో పేల్చి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే, ప్రతి సోమవారం ఢిల్లీలోని పర్యాటక ప్రదేశాలు, మార్కెట్లకు సెలవు కావడంతో ప్రమాదం తీవ్రత తక్కువగా ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. ఈ పేలుడు జరిగినప్పుడు నేను గురుద్వారా వద్ద ఉన్నాను. భారీ శబ్దం వినిపించింది. అదేంటో మాకు అర్థంకాలేదు. అంత పెద్దగా వినిపించింది. ఆ వాహనానికి సమీపంలో ఉన్న మరికొన్ని వాహనాలూ పూర్తిగా దగ్ధమయ్యాయ అని ఓ ప్రత్యక్ష సాక్షి వెల్లడించారు. పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు. 7 ఫైరిరజన్ల సహాయంతో మంటలను ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. ఢిల్లీ స్పెషల్ పోలీస్ ఫోర్స్ కూడా ఘటనా స్థలికి చేరుకుంది. పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఢిల్లీ పోలీసు విభాగానికి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం సంఘటనా స్థలానికి చేరుకుంది.

# మాయమైన మనిషి అందెశ్రీ





**హైదరాబాద్,నవంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** మనిషిన్న వాడు మాయమై పోయాడు. మానవ్వం ఉన్న చోటుకు తిరిగి రాకుండా పోయారు. పల్లె అన్నీ నేర్పిందన్న ప్రముఖ కవి, రచయిత అందెశ్రీ కన్నుమూశారు. 64 ఏండ్ల అందెశ్రీ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నా రు. ఆదివారం రాత్రి లాలాగూడలోని తన నివాసంలో ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయారు. దీంతో కుటుంబ సభ్యులు హుటాహుటిన గాంధీ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన అందెశ్రీ రచించిన 'జయజయహే తెలంగాణ' పాటను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గేయంగా గుర్తించింది. 1961, జూలై 18న ఉమ్మడి వరంగల్ జిల్లా మద్దూరు మండలం రేబర్తిలో అంటే ప్రస్తుతం సిద్దిపేట జిల్లాలో ఉన్న రేబర్తిలో అందెశ్రీ జన్మించారు. ఆయన అసలు పేరు అందె ఎల్లన్న. భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేశారు. పాఠశాల చదువు లేకుండానే కవిగా రాణించారు. 'మాయమై పోతున్నడమ్మ మనిషన్నవాడు' అనే పాటతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆశు కవిత్వం చెప్పడంలో దిట్ట అయిన అందెశ్రీ.. ప్రజాకవి, ప్రకృతి కవిగా ప్రసిద్ధి చెందారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. తన పాటలతో ప్రజలను ఉత్తేజితులను చేశారు. తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ'తోపాటు ఎన్నో పాటలు రాశారు. కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. 2006లో గంగ సినిమాకు నంది పురస్కారం అందుకున్నారు. 2014లో అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్, 2015లో దాశరథి సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం, 2022లో జానకమ్మ జాతీయ పురస్కారం, 2024లో దాశరథి కృష్ణమాచార్య సాహితీ పురస్కరం, లోక్‌నాయక్ పురస్కారం అందుకున్నారు.అందెశ్రీ ఆకస్మిక మృతిపట్ల తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' రాసిన అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో జయ జయహే తెలంగాణ గేయం కోట్లాది ప్రజల గొంతుకై నిలిచిందన్నారు. అందెశ్రీతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేసుకున్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర గీతం కొత్త స్వరాలతో రూపకల్పన చేసుకున్నామన్నారు. తెలంగాణ సాహితీ శిఖరం నేలకూలిందంటూ సీఎం సంతాపం వ్యక్తం చేశారు. కవి,రచయిత అందెశ్రీ మృతి పట్ల ఏపీ సీఎం చంద్రబాబు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణ వార్త దిగ్భ్రాంతిని కలిగించిందని అన్నారు. తెలుగు సాహితీ లోకానికి ఇది తీరని లోటు అని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. అందెశ్రీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అందెశ్రీ మృతి పట్ల స్పీకర్ ప్రసాద్ కుమార్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు సంతాపం వ్యక్తం చేశారు. అందెశ్రీ మృతి పట్ల భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ దిగ్భ్రాంతితి వ్యక్తం చేశారు. రాష్ట్ర సాధన సాంస్కృతిక ఉద్యమంలో అందెశ్రీ పాల్గొన్నారని గుర్తుచేశారు. తన పాటలతో తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారన్నారు. ఆయన మరణం రాష్ట్రానికి తీరని లోటు అని పేర్కొన్నారు. అందెశ్రీ మృతిపట్ల భారత రాష్ట్ర సమితి నేతలు కేటీఆర్, హరీశ్‌రావు సంతాపం వ్యక్తం చేశారు. అందెశ్రీకి పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు జరపాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈమేరకు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.

# అత్యాధునికంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్

(మొదటి పేజీ తరువాయి)

సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులు సాగుతున్నాయి. స్టేషన్‌ను 1.65 లక్షల చ.మీ మేర కొత్తగా నిర్మిస్తున్నాం. ఈ స్టేషన్‌కు నిత్యం 1.97లక్షల ప్రయాణికులు వస్తుంటారు. 2.70లక్షల మంది ప్రయాణికుల అవసరాలకు తగినట్లు నిర్మిస్తున్నాం. నడుస్తున్న రైళ్లు, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా పనులు చేయాల్సి వస్తోంది. ఈ స్టేషన్‌లో 26 లిఫ్టులు, 32 ఎస్కలేటర్లు ఉంటాయి. రైల్వేస్టేషన్ కోసమే ప్రత్యేకంగా 2 సబ్‌స్టేషన్ల నిర్మాణం జరుగుతోందని కిషన్ రెడ్డి తెలిపారు. 5 మెగావాట్ల సౌరవిద్యుత్ ప్లాంటు కూడా ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే ఏడాది డిసెంబర్‌లోపు ప్రధాని మోదీ చేతుల మీదుగా ఆధునిక సికింద్రాబాద్ స్టేషన్‌ను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నాంఅని కిషన్‌రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పునర్నిర్మిస్తున్నట్లు కిషన్ రెడ్డి ప్రకటించారు. దక్షిణ భారత దేశంలోనే సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని ఆయన పేర్కొంటూ.. అమృత్ భారత్ పథకం కింద రూ. 714 కోట్లతో ఈ స్టేషన్‌ను ఆధునీకరిస్తున్నామని, ఇప్పటికే 50 శాతం పనులు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని స్పష్టం చేశారు. ప్రస్తుతం 1,97,000 మంది ప్రయాణికులు రోజువారీగా ఈ స్టేషన్‌కు వస్తున్నారని, ప్రతి గంటకు సుమారు 23 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ.. పనుల వేగం తగ్గకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. నూతన నిర్మాణాలలో భాగంగా సౌత్ మెయిన్ బిల్డింగ్, మల్టీ లెవెల్ కార్ పార్కింగ్, ట్రావెలర్ తో కూడిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు చకచకా జరుగుతున్నాయని ఆయన వెల్లడించారు. సౌత్ సైడ్ బ్లాక్ నిర్మాణం రాబోయే నాలుగు నెలల్లో పూర్తి అవుతుందని, మొత్తం పునర్నిర్మాణ పనులను 13 నెలల్లో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ స్టేషన్‌ను 3 ఎకరాల విస్తీర్ణంలో 3 వేల మంది కూర్చునే విధంగా నిర్మిస్తున్నామని.. ఇది శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ మాదిరిగా అత్యాధునికంగా ఉండనుందని ఆయన పేర్కొన్నారు. నవీకరించబడిన స్టేషన్‌లో 26 లిఫ్ట్‌లు, 32 ఎస్కలేటర్లు అందుబాటులోకి రానున్నాయి. అంతేకాకుండా, రెండు సబ్ స్టేషన్లు, అడ్వాన్స్‌డ్ సెక్యూరిటీ సిస్టమ్, 5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఎలాంట్, 5 లక్షల లీటర్ల సీవేజ్ ట్రీట్‌మెంట్ ఎలాంట్ వంటి సదుపాయాలు ఉండనున్నాయి. రోజుకు 2,70,000 మంది ప్రయాణికులు వచ్చినా సేవలు అందించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వివరించారు.

# జూబ్లీహిల్స్‌లో విచ్చలవిడిగా మద్యం..డబ్బుల పంపిణీ

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల కమిషన్‌ను కోరామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కోడ్ ఉల్లంఘించి డబ్బులు పంపిణీ చేయడంపై హైదరాబాద్ బీఆర్కే భవన్‌లో సీఈవో సుదర్శన్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. కొంతమంది పోలీసులు, ఇతర అధికారులు అధికార పార్టీకి తొత్తులుగా మారిపోయారని విమర్శించారు. వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని అన్నారు. అధికార పార్టీ ఎన్ని ప్రయత్నాలు చేసినా జూబ్లీహిల్స్ ఓటర్లు తెలివైన వారు అని.. తగిన రీతిలో కాంగ్రెస్‌కు బుద్ధి చెబుతారని అన్నారు.జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న అన్ని విషయాలను ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకొచ్చామని తెలిపారు. సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలను ఈసీకి అందజేసి.. ఆయా బూత్‌ల్లో కేంద్ర బలగాలను పెట్టాలని కోరామన్నారు. ముఖ్యంగా మహిళా పోలీసు అధికారులు, ఆశ, అంగన్‌వాడీ వర్కర్లను నియమించి, లోపలికి వెళ్లే ఓటర్ల ఐడెంటిటీని గుర్తించాలని.. ఆ తర్వాతే వారిని పోలింగ్ బూత్‌లోకి అనుమతించాలని కోరామని తెలిపారు. ఓటర్ ఐడీ గుర్తించకుండా ఓటర్లను పోలింగ్ బూత్‌లకు పంపించకూడదని సూచించారు. మహిళా ఓటర్ల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని ఈసీని కోరామని హరీశ్‌రావు తెలిపారు. చాలావరకు ఫేక్ ఓటర్ ఐడీలను తయారుచేశారని.. దానికి సంబంధించిన వీడియోను ఎన్నికల ప్రధాన అధికారికి సమర్పించామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగం, ఫేక్ ఐడీ కార్డుల వివరాలను ఎలక్షన్ అబ్జర్వర్లకు కూడా అందజేశామని పేర్కొన్నారు. తొత్తులుగా మారిన అధికారులపై తప్పకుండా చర్యలు చేపడతామని సీఈవో హామీ ఇచ్చారని తెలిపారు.అధికారంలోకి వచ్చిన ఈ రెండేండ్లలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీలపై రివ్యూ పెట్టలేదని.. ఇవాళ వాటిపై రివ్యూ పెట్టడం ఎందుకు అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# అందెశ్రీ మృతికి పవన్ కళ్యాణ్ సంతాపం

(మొదటి పేజీ తరువాయి)



జయ కేతనం' రచించి తెలంగాణ చరిత్రలో ఆయన చిరస్మరణీయంగా నిలిచారని కొనియాడారు. అందెశ్రీ మృతి పట్ల తీవ్ర సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అందెశ్రీ గారి ఆత్మకు శాంతి చేకూరా లని ప్రార్థించారు. అందెశ్రీ హఠాన్మరణం దిగ్భ్రాంతి కలిగించిందని పవన్ కల్యాణ్ తెలిపారు. ఆయన రచనా ప్రస్థానం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకొంటుం దని తెలిపారు. గొర్రెల కాపరిగా, భవన నిర్మాణ కూలీగా జీవితం మొదలుపెట్టి అక్షర యాత్ర చేశారని అన్నారు. తెలంగాణ జానపదాలపై, మాండలికంపై పట్టు కలిగిన రచయిత ఆయన అని కొనియాడారు. పలు సినీ గీతాలు రచించారని.. 'మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు?' గీతం వింటే సమాజాన్ని అందెశ్రీ ఎంతగా చదివారో అర్థమవుతుందని అన్నారు.

# నేడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

కోట్ల విజయ భాస్కర్ రెడ్డి స్టేడియం నుంచి పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను తరలింపు పక్రియ మొదలైంది. సిబ్బందికి ఈవీఎంలు, పోలింగ్ సామాగ్రిని అధికారులు పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం కల్లా పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు తరలించనున్నారు. 3 వేల మంది పోలింగ్ సిబ్బంది, 2 వేల మంది పోలీసులతో కలిపి మొత్తం 5 వేల మంది పోలీసులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల విధుల్లో ఉన్నారు. మొత్తం 407 పోలింగ్ కేంద్రాల్లో 226 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో 144 సెక్షన్ విధించారు. ఈసారి డ్రోన్ల ద్వారా పోలింగ్ కేంద్రాల పర్యవేక్షణ జరుగనుంది. 103 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు పోలయ్యాయి.లయ్యాయి. సమస్యత్మక ప్రాంతాల్లో కేంద్ర బలగాలతో భద్రత కట్టుదిట్టం చేయనున్నారు. 45 ఫ్లయింగ్ స్క్వాడ్ టీంలను ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు 230 మంది రౌడీ షీటర్లను బైండోవర్ చేశారు. ఎంసీసీ నిబంధనలు అతిక్రమించిన 27 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. కాగా.. జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఉపఎన్నిక అనివార్యమైంది. బీఆర్ఎస్ నుంచి మాగంటి గోపినాథ్ భార్య మాగంటి సునీత బరిలో ఉండగా.. కాంగ్రెస్ అభ్యర్థిగా నవీన్ యాదవ్, బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి పోటీలో ఉన్నారు. మూడు ప్రధాన పార్టీల నేతలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఎలాగైన ఉప ఎన్నికలో గెలవాలని బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు తీవ్రంగా కృషి చేశాయి. మరి జూబ్లీహిల్స్ ప్రజలు ఎవరికి పట్టం కట్టనున్నారో చూడాలి.

# నేడు బీహార్‌లో రెండోదశ ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే సిబ్బంది పోలింగ్‌కు అవసరమైన సామాగ్రితో సంబంధిత బూత్‌లకు చేరుకున్నారు.తొలి దశలో మాదిరిగా ఈ దిశలో కూడా నితీశ్ సర్కారులోని పలువురు మంత్రులు, ముఖ్య నేతలు తమ అదృష్టాన్ని పరీక్షించుకో నున్నారు. ఈ ఎన్నికల్లో మహాగఠ్‌బంధన్, ఎన్డీయే కూటమిల మధ్యనే ప్రధాన పోటీ నెలకొని ఉంది. వీరితోపాటు కొత్తగా ప్రశాంత్ కిషోర్ నేతృత్వంలోని జన్ సురాజ్ పార్టీ, లాలూ యాదవ్ పెద్దకుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ నేతృత్వంలోని జన్‌శక్తి జనతాదళ్ పార్టీ బరిలో నిలిచాయి.

# ఎర్రకోట వద్ద పేలుడు ఘటన

(మొదటి పేజీ తరువాయి)

ఆగిందని, ఆ వెంటనే పేలుడు సంభవించిందని తెలిపారు. పేలుడు ధాటికి పలు వాహనాలకు మంటలు అంటుకున్నట్లు పేర్కొన్నారు. ఈ ఘటనలో పలువురు మృతి చెందగా.. మరికొంత మంది గాయపడినట్లు చెప్పారు. దేశ రాజధాని నగరం ఢిల్లీలో ఎర్రకోట సమీపంలోని ఓ కారులో జరిగిన పేలుడు ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఢిల్లీ పోలీస్ కమిషనర్‌తో మాట్లాడారు. పేలుడు ఘటన వివరాలను అమిత్ షాకు కమిషనర్ వివరించారు. మరోవైపు, ఈ ఘటనకు సంబంధించి ఎప్పటికప్పుడు ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్‌ను హోంమంత్రి ఆరా తీస్తున్నారు. మరోవైపు, ఈ ఘటన తీవ్ర బాధాకరమని కాంగ్రెస్ పేర్కొంది. దీనిపై సమగ్రమైన, వేగవంతమైన దర్యాప్తు చేయాలని డిమాండ్ చేసింది. మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేడా సంతాపం తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. మరోవైపు, ఈ దుర్ఘటనపై ఢిల్లీ మాజీ సీఎం, ఆప్ అధినేత అర్వింద్ కేజ్రీవాల్ స్పందించారు. పేలుడు జరిగి కొందరు మృతిచెందినట్లు వస్తున్న వార్తలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఇది చాలా బాధాకరమంటూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. ఈ పేలుడు ఎలా జరిగిందో, దీని వెనుక ఏదైనా కుట్ర ఉందా అనేదానిపై పోలీసులు, ప్రభుత్వం వెంటనే దర్యాప్తు చేయాలని కోరారు.

# మరో పది కార్పోరేషన్లకు డైరెక్టర్లు

● ఎపి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

**అమరావతి, 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** కూటమి ప్రభుత్వం మరో పది కార్పొరేషన్లకు డైరెక్టర్లను నియమించింది. ఒక్కో కార్పొరేషన్‌కు దాదాపు 15 మంది చొప్పున డైరెక్టర్లను నియమిస్తూ నిర్ణయం తీసుకుంది. తెదేపాతోపాటు జనసేన, భాజపా నేతలకు కార్పొరేషన్ డైరెక్టర్లుగా ప్రాధాన్యత ఇచ్చింది. ఏపీ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి బోర్డు, ఎస్సీ కమిషన్, మైనార్టీ కమిషన్, లేబర్ వెల్ఫేర్‌బోర్డు, కాపు వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, కోమటి/కళింగ, వైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ బోర్డు, దాసరి వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ సొసైటీ, ముదలియర్ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, నాగవంశం వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్, సగర/ఉప్పర వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్లకు డైరెక్టర్లను నియమిస్తూ ప్రభుత్వం జాబితాను విడుదల చేసింది.

# విద్యారంగానికి పునాదులు వేసిన మౌలానా

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహించుకుంటున్నామని చెప్పారు. సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ చైర్మన్‌గా, వయోజన అక్షరాస్యత, సార్వత్రిక ప్రాథమిక విద్య, 14 సంవత్సరాల్లోపు బాలబాలికలందరికీ నిర్బంధ ఉచిత విద్య, వృత్తి శిక్షణలతో పాటు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఏర్పాటు వంటి విభిన్న విధానాలతో దేశంలో విద్యారంగాభివృద్ధికి ఆజాద్ ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. మౌలానా ఆజాద్ స్ఫూర్తితో విద్యా రంగంలో రాష్ట్ర ప్రభుత్వం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. అందులో భాగంగానే గ్రామీణ, నిరుపేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో నాణ్యమైన ఉచిత విద్య అందించేందుకు ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నట్లు వివరించారు. ఐటీఐలను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేశామని తెలిపారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుతో పాటు ఉపాధ్యాయులు, లెకర్చర్ల నియామకంతో రాష్ట్రంలో విద్యాభివృద్ధికి పాటుపడుతున్నామని పేర్కొన్నారు. జాతీయోద్యమంలో పాల్గొనడంతో పాటు అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి అధ్యక్షునిగా ఆజాద్ ఎనలేని సేవలు అందించారని సీఎం కొనియాడారు. ఖిలాఫత్ ఉద్యమములో పాల్గొని బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకముగా పోరాడారని గుర్తు చేశారు. జాతీయోద్యమములో హిందూ ముస్లిం ఐక్యతను కోరుకొని దేశ విభజనను వ్యతిరేకించాడని తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం మైనారిటీలకు గొంతుకగా నిలిచారని పేర్కొన్నారు.

# ఎమ్మెల్యేల ఫిరాయింపు వ్యవహారం

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ తన పిటిషన్‌లో గుర్తుచేసింది. అక్టోబర్ 31వ తేదీ లోపు ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను ఆదేశించిందని తెలిపింది. అత్యున్నత స్థానం ఇచ్చిన గడువు ముగిసినప్పటికీ ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని పిటిషన్‌లో పేర్కొంది. దీంతో ఇంకా ఫిరాయింపు నేతలు ఎమ్మెల్యేలుగానే కొనసాగుతున్నారని చెప్పింది. అందుకే మరోసారి అత్యున్నత స్థానాన్ని ఆశ్రయించాల్సి వచ్చిందని చెప్పింది. ఈ విషయంలో ప్రొసీడింగ్స్ ఆలస్యం చేస్తే.. వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవచ్చని సుప్రీంకోర్టు గతంలోనే చెప్పిందని బీఆర్ఎస్ తెలిపింది. ఇంకా ప్రొసీడింగ్స్ ఎవిడెన్స్ స్టేజిలోనే ఉన్నాయని బీఆర్ఎస్ పార్టీ తరఫు న్యాయవాదులు తెలిపారు. చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయి రిటైర్ అయ్యేంతవరకు ఈ పక్రియను సాగదీయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఈ వాదనలు విన్న సీజేఐ.. నవంబర్ 24తో సుప్రీంకోర్టు ముగిసినట్లు కాదని స్పష్టం చేశారు. వచ్చే సోమవారం ఈ కేసు విచారణ జరుపుతామని తెలిపారు.

# అందెశ్రీకి హనుమకొండ బార్ ఘనంగా నివాళి

**• అందెశ్రీ మరణం**

**తెలంగాణకు తీరని లోటు**

**హనుమకొండ,నవంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** మానవీయ విలువల సమాజ నిర్మాణంతో పాటు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన పద్మశ్రీ డాక్టర్ అందెశ్రీ మరణం తెలంగాణతో పాటు దేశంలోని పీడిత ప్రజలకు తీరని లోటని హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పులి సత్యనారాయణ అన్నారు. అందెశ్రీ అకాల మరణంతో సోమవారం హనుమకొండ, వరంగల్ జిల్లా కోర్టుల విధులు బహిష్కరించి సర్దార్ వల్లభాయి పటేల్ హాల్ లో హనుమకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు పులి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన నివాళి సభలో అందెశ్రీ చిత్రపటానికి పూలమాల వేసి, రెండు నిముషాలు మౌనం వహించి నివాళులు అర్పించి మాట్లాడారు. కనీస అక్షర జ్ఞానం లేకున్నప్పటికీ ప్రజల సమస్యలపై నిత్యం స్పందిస్తూ సామాజిక స్పృహతో పీడిత ప్రజల కష్టాలపై, పాలకుల దోపిడీపై, తెలంగాణ అణచివేతపై ఎన్నో ఉత్తేజపూరిత పాటలు వ్రాసి, పాడిన మహా కవి అందెశ్రీ బాటలో తెలంగాణ సమాజం పయనించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు దుస్సా జనార్ధన్, బైరపాక జయాకర్, మాజీ బార్ కౌన్సిల్ సభ్యులు ముద్దసాని సహోదర రెడ్డి, హనుమకొండ బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి కొత్త రవి, ఉపాధ్యక్షులు మైదం జయపాల్, ఐ ఎల్ పి ఎ రాష్ట్ర నాయకులు సాయిని నరేందర్, సీనియర్







న్యాయవాదులు చిల్ల రాజేంద్రప్రసాద్, గుడిమల్ల రవి, తీగల జీవన్ గౌడ్, నబి, సత్యపాల్, నల్ల మహాత్మా, బత్తిని రమేష్ గౌడ్, గంధం శివ, వేముల రమేష్ లు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆయన ఆయన మాట, పాట తూటాల్లాగా పని చేశాయని, అందెశ్రీ రచించి పాడిన జయజయహే తెలంగాణ జననీ జయకేతనం గీతం తెలంగాణ రాష్ట్ర గీతంగా కొనసాగడం అందెశ్రీకి గర్వకారణమని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎంత తపించి పాడాడో అంతకన్నా ఎక్కువగా తెలంగాణలో కెసిఆర్ దుష్ట పాలన అంతం కోసం శ్రమించాడని వారన్నారు. మాయమై పోతున్నడమ్మా మనిషన్న వాడు అని పాడి మానవీయ విలువల సమాజ నిర్మాణం కోసం నిరంతరం పోరాటం చేశాడని అన్నారు. అందెశ్రీ లాంటి మహనీయుల పోరాటం, త్యాగాల వల్ల ఏర్పడిన తెలంగాణలో లబ్ధి పొందుతున్న వారు తెలంగాణ సమాజ అభివృద్ధికి కోసం పాటుపడాలని, ఆయన చూపిన బాటలో పయనించడమే ఆయనకు మనమిచ్చే నిజమైన నివాళని అన్నారు. నివాళి సభ అనంతరం కోర్టు హాల్ నుండి అమరవీరుల స్థూపం వరకు ర్యాలీగా వెళ్లి అమరవీరుల స్థూపం వద్ద అమర్ రహే అందెశ్రీ అని నినదించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఆనంద్ మోహన్, ఇజ్జగిరి సురేష్, పశుపతి ఈశ్వర్ నాథ్, రామగోని నర్సింగరావు, యాకస్వామి, వోడపల్లి శ్యామ్ కృష్ణ, సునీల్ కుమార్, కానూరు రంజిత్ గౌడ్, కుమార్, శ్రీధర్, జి ఆర్ శ్రీనివాస్, పూసపల్లి శ్రీనివాస్, ఎగ్గడి సుందర్ రామ్, చిరంజీవి, వలిఉల్లా ఖాద్రీ, ఇజ్జగిరి చంద్రశేఖర్, తాళ్ళపెలి మధూకర్, తండమల్ల శ్రీనివాస్, రాహుల్, కొండయ్య, స్వర్ణలత, అంజలి, వేణు పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# అందెశ్రీకి అక్షర నివాళులు!

**• డిజిటియు రాష్ట్ర అధ్యక్షులు**

**కొమురయ్య పెండ్యాల**


**హనుమకొండ,నవంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆదేశ్రీ ఆకస్మిక మరణం పొందిన సందర్భము గా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించిన కొమురయ్య పెండ్యాల డిజిటియు రాష్ట్ర అధ్యక్షులు మరియు కాకతీయ యూనివర్సిటీ బీఈడీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టరు నల్లారి. శ్రీనివాస్, డాక్టర్ జగన్, డాక్టరు. కోటేశ్వర్ రావు. సుభాష్ రిపోర్టర్ , డాక్టర్ .వంగాల సుధాకర్, రిటైర్డ్ హెడ్మాస్టర్ ముచింతల. హనుమంత రావు, రిటైర్డ్ టీచర్ మొగిలి మరియు తదితరులు పాల్గొని , పూలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది ఈ సందర్భంగా డిజిటీయు రాష్ట్ర అధ్యక్షులు కొమురయ్య పెండ్యాల మాట్లాడుతు. .ప్రముఖ రచయిత అందెశ్రీ ఈరోజు ఉదయం లాలాపేటలోని ఆవారి నివాస గృహంలో ఆకస్మికంగా స్పృహ తప్పి పడిపోయారు. కుటుంబ సభ్యులు గాంధీ ఆసుపత్రికి తరలించగా, చికిత్సపొందుతూ మరణించారు. 1961 జూలై 18న ఉమ్మడి వరంగల్ జిల్లా మద్దూరు మండల పరిధిలోని రేబర్తి గ్రామం(ప్రస్తుతం సిద్దిపేట జిల్లా)లో జన్మించారు. నిరక్షరాస్యుడైన ఎల్లయ్య పశువుల




కాపరిగా జీవితం ప్రారంభించారు. తగ గళంతో, కలంతో గొప్ప రచయితగా ఎదిగారు. ఆశు కవితలు చెప్పడలో దిట్ట అయిన ఎల్లయ్య గారు, కలం పేరు అందెశ్రీ తో అనేక పాటలు రాసారు. తెలంగాణా ఉద్యమ గీతాలతో పాటు అనేక సామాజిక గీతాలు రచించారు. మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు, కొమ్మ చెక్కితె బొమ్మరా, కొలిచి మొక్కితె అమ్మరా లాంటి పాటలు అందెశ్రీ గారి సామాజిక దృష్టికి ఉదాహరణ గలగల గలగల గల్లు జూడు ఓరుగల్లు అంటూ సుదీర్ఘమైన వరంగల్ జిల్లా చరిత్రను తగ గళంతో ఒక పాటలో వివరించిన గొప్ప సాహితీవేత్త అందెశ్రీ. అందెశ్రీ కలం నుండి మన , తెలంగాణ ఉద్యమాన్ని ఉరకలెత్తించిన జయ జయహే తెలంగాణ గీతం, తెలంగాణా రాష్ట్ర గీతంగా ఎంపికై, ప్రతీ రోజు రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో ఆలపించబడుతున్నది. వరంగల్ ఉమ్మడి జిల్లా కు గర్వ కారణం. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన అందెశ్రీ ని, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా సన్మానించి, కోటి రూపాయలు బహుమతిగా అందజేసింది. ఇది ఆయన నిబద్ధతకు , నిదర్శనం కవులకు దక్కిన గౌరవం అందెశ్రీ సేవలకు,వరించిన గౌరవాలు, పురస్కారాలు కాకతీయ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్, రాష్ట్ర ప్రభుత్వం నంది పురస్కారం, యూనివర్సల్ గ్లోబల్ పీస్ డాక్టరేట్, దాశరథి సాహితీ పురస్కారం, రావూరి భరద్వాజ సాహితీ పురస్కారం, జానకమ్మ జాతీయ పురస్కారం, దాశరథి. కృష్ణమాచార్య సాహితీ పురస్కారం, లోక్ నాయక్ పురస్కారం. మన ఉమ్మడి వరంగల్ జిల్లా అందెశ్రీ ముద్దుబిడ్డ అకాల మరణం విచారకరం. సాహితీ లోకానికి తీరని లోటు. అందెశ్రీ భౌతికంగా మన మధ్య లేకపోయినా, వారి ఉద్యమ స్ఫూర్తి అజరామరం అందరికీ ఆదర్శం అందెశ్రీ మరణం పట్ల డిజిటియు పక్షాన సంతాపం ప్రకటిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియ జేస్తున్నాం వారి ఆశయాలు ఆదర్శనీయం . సమాజం నిండు మనసుతో మీకు నివాళులు అర్పిస్తుంది

## పాము కాటుకు బాలుడి మృతి వార్తపై వైద్య శాఖ వివరణ





**ములుగు, నవంబర్ 10 (పీసీడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా కన్నాయిగూడెం పీహెచ్‌సీ వైద్యుల నిర్లక్ష్యంతో 7 సంవత్సరాల బాలుడు మరణించాడని స్థానిక దినపత్రికలలో ప్రచురితమైన వార్తపై జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిక వివరణ విడుదల చేసింది. సంఘటన వివరాలు తేదీ 08.11.2025న మధ్యాహ్నం 3:30 గంటల సమయంలో కన్నాయిగూడెం గ్రామానికి చెందిన తిరునగిరి రాజు–సంగీత దంపతుల కుమారుడు హరినాథ్ (7) పాము కాటుకు గురయ్యాడని పొరుగువారు తెలుపడంతో, బాలుడిని తక్షణమే కన్నాయిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువచ్చారని నివేదిక తెలిపింది. ఆ సమయంలో స్టాఫ్ నర్స్ ప్రశాంతి డ్యూటీలో ఉన్నారు. వైద్య అధికారి డాక్టర్ అభినవ్ సమర్పించిన వివరాల ప్రకారం, నర్సు బాలుడిని పరిశీలించేందుకు సిద్ధమవుతున్న సమయంలో, బిడ్డ తల్లిదండ్రులు స్థానిక (సాంప్రదాయ) వైద్యం తీసుకుంటామంటూ ఆసుపత్రి నుండి వెళ్లిపోయారు. సుమారు 15 నిమిషాల తరువాత బాలుడి పరిస్థితి విషమించడంతో తిరిగి పీహెచ్‌సీకి తీసుకువచ్చారు. వెంటనే నర్సు మరియు సిబ్బంది అత్యవసర వైద్య చర్యలు ప్రారంభించి, ఉన్నత వైద్య సేవల కోసం ఏరియా ఆసుపత్రి ఏటూరునాగారంకు తరలించారు. మార్గమధ్యంలోనే బాలుడు మృతి చెందాడు. **ఆసుపత్రిలో అన్ని సదుపాయాలు ఉన్నాయని స్పష్టం** జిల్లా వైద్యాధికారి నివేదిక ప్రకారం, సంఘటన సమయంలో PHCలో యాంటీ స్నేక్ వెనం (ASV-30 మోతాదులు) సహా అన్ని అత్యవసర మందులు అందుబాటులో ఉన్నాయి. రోగి సంబందికులు ఆసుపత్రిలో వేచి ఉన్నట్లయితే బాలుడికి తక్షణ చికిత్స అందించి, మెరుగైన వైద్య సేవల కోసం 108 అంబులెన్స్ ద్వారా ఏటూరునాగారంకు తరలించే అవకాశం ఉండేదని వివరణలో పేర్కొన్నారు. తీర్మానంఈ సంఘటన ప్రధానంగా వైద్య సంరక్షణ పొందడంలో జాప్యం మరియు స్థానిక వైద్యం వలన జరిగిందని, వైద్య సిబ్బంది నిర్లక్ష్యం లేదని జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి స్పష్టం చేశారు.

## కార్తీక మాసంలో ఘనంగా ఆకాశ దీపోత్సవం




**ములుగు, నవంబర్ 10 (పీసీడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా తాడ్వాయి మండలం కటాపూర్ గ్రామంలోని ప్రసిద్ధ సీతారాముల ఆలయంలో ఆదివారం సాయంత్రం భక్తులు ఆకాశ దీపాలు వెలిగించి భగవంతుని ప్రార్థించారు. కార్తీక మాసం సందర్భంగా నిర్వహించే ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో గ్రామ ప్రజలతో పాటు పరిసర గ్రామాల భక్తులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం సూర్యాస్తమయం కావడంతో ఆలయ ప్రాంగణం దీపాల కాంతులతో వెలుగొందింది. భక్తులు నూనె దీపాలను వెలిగించి, ఆకాశ దీపాలు వదిలి భగవంతుని అనుగ్రహం కోరారు. ఆకాశంలో మెల్లగా ఎగసిపోతున్న దీపాలు అందరికీ ఆహ్లాదాన్ని కలిగించాయి. భక్తులు కుటుంబ సమేతంగా ఆలయానికి తరలి వచ్చి, ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించారు. గ్రామ యువత మరియు మహిళలు భక్తిగీతాలు ఆలపిస్తూ, దీపారాధనలో పాల్గొన్నారు. ఆలయ ప్రధాన పురోహితులు సీతారాముల స్వామివారికి ప్రత్యేక అర్చనలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదం అందజేశారు. "కార్తీక మాసంలో ఆకాశ దీపం వదలడం వలన పితృదేవతలు సంతోషిస్తారని, కుటుంబ శ్రేయస్సు కలుగుతుందని" భక్తులు నమ్ముతారు. ఆలయ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమం విజయవంతంగా జరగడానికి ఏర్పాట్లు చేశారు.

# ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ హనుమకొండలో ప్రారంభం


**జేఎన్ఎస్ స్టేడియంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ జెండా ఊపి ర్యాలీకి శ్రీకారం**

**హన్మకొండ,నవంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** డీడీజీ (స్టేట్స్), జోనల్ రిక్రూటింగ్ ఆఫీస్, చెన్నై మరియు డైరెక్టర్ రిక్రూటింగ్, ఏఆర్ఓ సికింద్రాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ సోమవారం ఉదయం హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో (జేఎన్ఎస్) ప్రారంభమైంది. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సుమారు ఉదయం 2:30 గంటలకు సైన్యాధికారుల సమక్షంలో ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమం అనంతరం ఆదిలాబాద్ మరియు వనపర్తి జిల్లాల అభ్యర్థులకు రన్నింగ్ పోటీలు నిర్వహించారు. ఈ రెండు జిల్లాల నుండి 794 మంది వ్రాత పరీక్షలో అర్హత సాధించగా, 624 మంది హాజరై హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో ఫిజికల్ ఫిట్నెస్ మరియు ఇతర పరీక్షల్లో పాల్గొన్నారు. సైన్యాధికారుల ప్రకారం, తెలంగాణ రాష్ట్రం లోని మొత్తం 33 జిల్లాల అభ్యర్థులు ఇప్పటికే వ్రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, నవంబర్ 10 నుండి 22 వరకు ఫిజికల్, ఫిట్నెస్ మరియు మెడికల్ పరీక్షలను హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో ఎదుర్కోనున్నారు. ఈ కార్యక్రమానికి సైన్యాధికారులు, జిల్లా యువజన మరియు క్రీడా అధికారి అశోక్ కుమార్ గుగులోతు మరియు ఇతర గణ్యులు హాజరయ్యారు. **సమగ్ర ఏర్పాట్లు** జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశాల మేరకు ర్యాలీ సాఫీగా సాగేందుకు జేఎన్ఎస్ స్టేడియంలో విస్తృత ఏర్పాట్లు చేయబడ్డాయి. ఒక ఫైర్ ఇంజిన్ సిద్ధంగా ఉంచగా, మరొకటి రిజర్వ్‌లో ఉంచారు. అత్యవసర వైద్య సేవల కోసం రెండు 108 అంబులెన్సులు సిద్ధంగా ఉంచి, ఆరోగ్య శాఖ తరఫున 28 మంది వైద్యులు మరియు 104 మంది పారా మెడికల్ సిబ్బంది షిఫ్ట్ ల వారీగా విధుల్లో ఉన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నిరంతర శుభ్రతను నిర్ధారించింది. మార్షలింగ్ ఏరియా, హ్యాండ్‌బాల్ కోర్ట్, బాస్కెట్‌బాల్ కోర్ట్, ట్రాక్, కబడ్డీ హాల్, రెజ్లింగ్ హాల్ వద్ద తగినంత మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేశారు. వేదిక మొత్తం లైటింగ్ మరియు జనరేటర్ బ్యాకప్ సదుపాయం కల్పించబడింది. సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి ఆర్మీ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారు. సైన్య సిబ్బందికి ఇండోర్ స్టేడియం మరియు యూత్ హాస్టల్ వద్ద వసతి ఏర్పాట్లు చేయబడ్డాయి. అభ్యర్థుల కోసం తాగునీరు మరియు టెంట్ సదుపాయాలు కల్పించారువేదిక




ప్రధాన ద్వారం మరియు పరిసర ప్రాంతాల్లో కఠిన పోలీసు భద్రత అమలు చేశారు. ఆర్మీ జారీ చేసిన ఐడీ కార్డులు కలిగిన వారికే ప్రవేశం అనుమతిస్తున్నారు**మార్షలింగ్ ఏరియాలో నుంచి ప్రారంభమయ్యే ప్రక్రియ** అభ్యర్థుల రిక్రూట్‌మెంట్ ప్రక్రియ ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన మార్షలింగ్ ఏరియా లో ప్రారంభమవుతుంది. అభ్యర్థులను రాత్రి 10 గంటల సమయంలో ఈ ప్రాంతంలోకి అనుమతించి, వారి సర్టిఫికెట్లు మరియు ప్రవేశ పత్రాలు పరిశీలిస్తారు. **వెరిఫికేషన్ అనంతరం – బార్కోడ్ మరియు రన్ బ్యాచ్ ఏరియా** ప్రమాణపత్రాల పరిశీలన అనంతరం అభ్యర్థులను అర్ధరాత్రి (12 గంటలకు) హ్యాండ్‌బాల్ కోర్టో ఏర్పాటు చేసిన బార్కోడ్ ఏరియాకు తరలిస్తారు. అక్కడినుంచి రన్ బ్యాచ్ వెయిటింగ్ ఏరియాకు పంపించి, ఆ తర్వాత సింథటిక్ ట్రాక్లో రన్నింగ్ టెస్ట్ నిర్వహిస్తారు. ప్రతి బ్యాచ్‌లో 100 మంది అభ్యర్థులు పాల్గొని 1600 మీటర్ల (నాలుగు రౌండ్లు) దూరం పరిగెడతారు. **ప్రదర్శన ఆధారంగా వర్గీకరణ:** బ్యాచ్ 1: 5 నిమిషాలు 30 సెకన్లలోపు – 60 మార్కులు బ్యాచ్ 2: 5:31–5:45 నిమిషాలు – 48 మార్కులు బ్యాచ్ 3: 5:46– 6:00 నిమిషాలు – 36 మార్కులు బ్యాచ్ 4: 6:01– 6:15 నిమిషాలు – 24 మార్కులు అర్హత సాధించిన అభ్యర్థులు యూరిన్ డోపింగ్ టెస్ట్ తర్వాత ఫిజికల్ ఫిట్నెస్ టెస్టులు – జిగ్‌జాగ్ రన్, చిన్-అప్స్, 9 అడుగుల డిచ్ జంప్ – undergo అవుతారు. హైట్, వెయిట్, ఛెస్ట్ కొలతలు స్క్రీనింగ్ టీమ్ (రెజ్లింగ్ హాల్) మరియు స్క్రీనింగ్ టీమ్ వద్ద తీసుకుంటారు. ఇవన్నీ పూర్తైన తర్వాత అభ్యర్థులు ఉదయం 6 గంటల నుంచి బాస్కెట్‌బాల్ కోర్ట్ వద్ద మెడికల్ పరీక్షలు ఎదుర్కొంటారు. అన్ని దశలు పూర్తయిన తర్వాత ఫైనల్ మెరిట్ లిస్ట్ సిద్ధం చేసి, విజేతలకు ఈమెయిల్ ద్వారా సమాచారం అందజేస్తారు. **జిల్లా వారీ షెడ్యూల్** తేదీ జిల్లాలు అభ్యర్థులు నవంబర్ 10 ఆదిలాబాద్, వనపర్తి 794 (624 హాజరయ్యారు) నవంబర్ 11 నిజామాబాద్, మెదక్, సంగారెడ్డి, రంగారెడ్డి 00 నవంబర్ 12 కుమురం భీమ్ ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్‌నగర్ 794 నవంబర్ 13 జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, సూర్యాపేట 786 నవంబర్ 14 జోగులాంబ గద్వాల్, యాదాద్రి భువనగిరి, ములుగు, నారాయణపేట, ఖమ్మం 791 నవంబర్ 16 వికారాబాద్, మెద్చల్– మల్కాజిగిరి, నాగర్ కర్నూల్ 793 నవంబర్ 17 నిర్మల్, రాజన్న సిరిసిల్ల 800 నవంబర్ 18 మంచిర్యాల, పెద్దపల్లి, హైదరాబాద్ 781 నవంబర్ 19 సిద్ధిపేట, కరీంనగర్, జనగాం, మహబూబాబాద్ 817 నవంబర్ 20 జగిత్యాల, నల్గొండ, వరంగల్, హనుమకొండ 800 ప్రతి రోజూ రన్నింగ్, ఫిజికల్ ఫిట్నెస్, మెడికల్ టెస్టులు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం నిర్వహించ బడతాయని ఆర్మీ అధికారులు తెలిపారు.

# కరీంనగర్ జిల్లా టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లించిన కేంద్ర మంత్రి బండి సంజయ్...



PAY The DEO Karimnagar
रुपये RUPEES five lacs forty five thousand three hundred and Seventy five only
अदा करें ₹ 5,45,375/-
14-12-2019
खा. सं. A/c No. 38485390096
SB ACCOUNT
PREFIX: 0523500000
VALID UPTO ₹ 10 LACS AT NON-HOME BRANCH FOR NON-CASH TRANSACTION ONLY
69009358483
SANJAY KUMAR BANDI
Please sign above
MULTI-CITY CHEQUE Payable at Par at All Branches of SBI
⑈306326⑈ 110002209⑆ 003106⑈ 31

**- జిల్లా విద్యార్థులకు తన వేతన డబ్బులు నుండి రూ.5,45, 375 ల మొత్తం చెల్లించిన బండి సంజయ్...**

**- పరీక్ష ఫీజు మొత్తానికి సంబంధించిన చెక్కును జిల్లా కలెక్టర్‌కు అందజేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...**



**కరీంనగర్,నవంబర్10(పీసీడబ్ల్యూ న్యూస్):** "మోదీ గిఫ్ట్" పేరుతో ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ ఎగ్జామ్ ఫీజును చెల్లిస్తానని ప్రకటించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ సోమవారం రోజున కరీంనగర్ జిల్లా టెన్త్ విద్యార్థుల పరీక్ష ఫీజు రూ.5,45, 375 మొత్తాన్ని చెల్లించారు. ఈ మేరకు బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, నాయకులు గుజ్జ శ్రీనివాస్ లు జిల్లా కలెక్టర్ ను కలిసి పరీక్షా ఫీజు మొత్తానికి సంబంధించిన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుకునే విద్యార్థులందరికి ఈ ఏడాది టెన్త్ ఎగ్జామ్ ఫీజును పూర్తిగా చెల్లించేందుకు ఇటీవల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిర్ణయం తీసుకొని, ఆమేరకు ఆయా జిల్లాల కలెక్టర్లకు లేఖ రాశారని తెలిపారు. అధికార వర్గాలు తెలియజేసిన ప్రకారం కరీంనగర్ జిల్లాలో 4,847, మంది 10వ తరగతి విద్యార్థులున్నారనీ, వీరందరికీ పరీక్ష ఫీజు కోసం కరీంనగర్ ఎంపీ, కేంద్రమంత్రి బండి సంజయ్ తన వేతన డబ్బులు నుండి రూ.5,45, 375 మొత్తాన్ని చెల్లించడం జరిగిందన్నారు. బండి సంజయ్ కుమార్ అందజేసిన మొత్తాన్ని చెక్ రూపంలో జిల్లా కలెక్టర్ కు అందజేసినట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులంతా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారేనని, . వారిలో చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల పరీక్ష ఫీజుల విషయంలో ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో బండి సంజయ్ తన నియోజకవర్గ పరిధిలోని ఆయా స్కూళ్లలో చదివే


बंडी संजय कुमार
BANDI SANJAY KUMAR

MoS(Home)(BS)/3993856/157
गृह राज्य मंत्री
भारत सरकार
MINISTER OF STATE FOR HOME AFFAIRS
GOVERNMENT OF INDIA

Date : 05-Nov-2025.

Dear Smt. Pamela Satpathy Ji,

In continuation to my D.O. letter No. MoS (Home) (BS)/ 3993856/157 dated 03.11.2025 regarding providing the details of bank account of your District for depositing the examination fees of students studying in 10th class.

2. It is to be informed that, I will be bearing the examination fees of students studying in class 10th in the four districts within my parliamentary constituency i.e, Karimnagar, Jagtial, Rajanna Siricilla and Hanumakonda from my Member of **Parliament's salary account.**

3. In this regard, it is requested to furnish the details of bank account in which the said amount to be deposited and also furnish the details of school wise 10th Class students details and total amount to be deposited at an early possible date.

With regards,

Yours sincerely,

(Bandi Sanjay Kumar)

Smt. Pamela Satpathy, IAS,
Collector & District Magistrate, Karimnagar,
Collectorate Complex, Karimnagar,
Telangana-505001
collector_krmn@telangana.gov.in

Office : Room No. 127, North Block, New Delhi-110 001 Tel. : 23094054 Fax : 23093549

విద్యార్థుల ఫీజు మొత్తాన్ని చెల్లించేందుకు ముందుకు వచ్చారని తెలిపారు. కరీంనగర్ జిల్లా ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజు మొత్తాన్ని భరించి, వారికి చేయూతనిచ్చిన కేంద్రమంత్రి బండి సంజయ్ కి బిజెపి కరీంనగర్ జిల్లా పక్షాన ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా చెప్పారు.

# గంగాధర పోలీస్ స్టేషన్లో సీఐ ఏ. ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో రౌడీ, సస్పెక్ట్ షీట్లకు కౌన్సిలింగ్






**గంగాధర అక్టోబర్ 10(పిసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఈ రోజున చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ ఏ. ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో, గంగాధర పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లు మరియు సస్పెక్ట్ షీటర్లు కి ముఖాముఖి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రౌడీ షీటర్లు మరియు సస్పెక్టుల ఇటీవలికాల కార్యకలాపాలను సమీక్షించి, భవిష్యత్తులో ఎటువంటి నేరపూరిత కార్యకలాపాల్లో పాల్గొనరాదని కఠినంగా హెచ్చరించారు. చట్టపరమైన మార్గంలో జీవించి, సమాజంలో సత్ప్రవర్తనతో ముందుకు సాగాలని సూచించారు. అలాగే సీఐ గారు, "మీరు పోలీస్ శాఖ పర్యవేక్షణలో ఉన్నారు. తిరిగి క్రైమ్ కార్యకలాపాలలో పాల్గొంటే, మీపై కఠిన చట్టపరమైన చర్యలు తప్పవు" అని స్పష్టం చేశారు. సమాజంలో మంచి పౌరులుగా మారి, కుటుంబ సభ్యుల మరియు గ్రామ అభివృద్ధికి దోహదపడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గంగాధర ఎస్ఐ బి. వంశీ కృష్ణతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరగా పరిష్కరించండి


**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**ప్రజావాణి కార్యక్రమానికి 158 అర్జీలు**



**హన్మకొండ,అక్టోబర్ 10(పిసీడబ్ల్యూ న్యూస్):** ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారుసోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డిలకు అర్జీలను అందజేశారు. ప్రజలు వినతి పత్రాలను అందజేస్తూ సమస్యలను కలెక్టర్ కు తెలియజేయగా ఓపిగ్గా విన్నారు. వెంటనే సంబంధిత అధికారులను ప్రజలు అందించిన వినతులపై పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన అర్జీలు పెండింగ్ లో లేకుండా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, హౌసింగ్, ఇతర శాఖలకు సంబంధించి సమస్యలు పరిష్కరించాలని ప్రజలు 158 అర్జీలను అందజేశారుఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, డి ఆర్ డి ఓ మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, సిపిఓ సత్యనారాయణ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మూగబోయిన జయజయహే తెలంగాణ...!



**యాదాద్రి అక్టోబర్ 10(పిసీడబ్ల్యూ న్యూస్):** మూగబోయిన జయ జయహే తెలంగాణ...!బడులే ఎరుగని జ్ఞానం తన జ్ఞానంతో ప్రపంచానికి పాటలు పరిచయం చేసిన గొప్ప రచయిత అందేశ్రీ.వారు ఇక లేరు అనే మాట వినడం యావత్ తెలంగాణ దిగ్భ్రాంతికి లోనయింది.ఆయన అందించిన గేయం "జయ జయహే తెలంగాణ" ఎదరికో స్ఫూర్తిదాయకం.అందేశ్రీ లేరనే విషయం జీర్ణించుకోలేకపోతున్నాము.అశ్రునయనాలతో మీ సహచర తెలంగాణ ఉద్యమనాయకులు దామరోజు వీరాచారి.

# జనం మెచ్చిన, జనం కోసం అనునిత్యం పోరాడిన అందెశ్రీకి జోహార్లు!



**● జూపాక శ్రీనివాస్ సిపిఐ(ఎం-ఎల్)మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి**

**గోదావరిఖని,నవంబర్10(పీసీడబ్ల్యూ న్యూస్):** జన కవి, ప్రజా వాగ్గేయకారుడైన అందెశ్రీ యీరోజు హఠాన్మరణం చెందటం పట్ల సిపిఐ(ఎం-ఎల్) మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ తీవ్రవిచారం వ్యక్తం చేస్తున్నది. అందెశ్రీ, అకాల మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేస్తున్నదిబీ ఆయన కుటుంబ సభ్యులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు సానుభూతి తెలియజేస్తున్నది. నిరక్షరాస్యుడిగా, పశువుల కాపరిగా, యిళ్ళు కట్టే మేస్త్రీగా జీవితాన్ని ప్రారంభించి, అనేక రకాలుగా శ్రమజేస్తూ, ఆ క్రమంలోనే సమాజంలోని అనేక అంశాల మీద అలవోకగా అశు కవిత్వాన్ని రచించిన అందెశ్రీ జన కవిగా తెలుగు సమాజంలో ప్రసిద్ధి చెందాడు. సమాజంలోని రుగ్మతలు, చెడుగులు, అన్యాయాలు, అక్రమాలు, అణచివేతలపై తిరుగుబాటు కవిత్వం వ్రాశాడు. సమాజంలో సగ భాగమైన మహిళలపై కొనసాగుతున్న వివక్ష, అన్యాయం, దుర్నీతిపై తన కలాన్ని ఎక్కుపెట్టాడు. "గంగ" అనేసినిమానే దీనికి సజీవ తార్కాణం.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకై మహోద్యమం ముందుకొచ్చినప్పుడు, " జయ జయ హే తెలంగాణ/ జననీ జయ కేతనం..." అంటూ గొప్ప గీతాన్ని రచించాడు. రాష్ట్ర సాధనలో యీ గీతం వజ్రాయుధంలా పని చేసింది. ఉద్యమకారులకు ఊపిరిగా నిలిచి, అద్భుతమైన పాత్రను పోషించింది. లక్షలాది విద్యార్థులు, యువతీ, యువకులకు కంఠోపాఠంగా నిలిచి, వారిని కార్యోన్ముఖులను చేసిందిసామ్రాజ్యవాద ప్రపంచీకరణ అమలు జరుగుతున్న సందర్భంగా," మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు/ మచ్చుకైనా లేదు చూడు మానవత్వమున్నవాడు "అంటూ వ్రాసిన గీతం నేటికీ లక్షలాది మెదళ్ళను కదిలిస్తూనే వున్నది. మనిషికి మానవత్వం ముఖ్యమని అనునిత్యం హెచ్చరిస్తూనే వున్నది.జన కవిగా, రచయితగా, ప్రజా వాగ్గేయకారుడిగా, ప్రపంచ యాత్రికుడిగా, ప్రకృతి ప్రేమికుడిగా. అన్నింటికీ మించి, తెలంగాణ ఆత్మగా కొనసాగిన అందెశ్రీ మరణం తెలుగు సాహితీ లోకానికి తీవ్రమైన లోటు, పూడ్చలేనిది.అందెశ్రీ సృష్టించిన ప్రజాహిత సాహిత్యాన్నీ, సంస్కృతినీ నేటి తరం కవులు, కళాకారులు, గాయకులు ఆలోచనాపరులు అలవర్చుకోవలసిన అవసరం ఎంతగానే వున్నది. అందెశ్రీకి సిపిఐ(ఎం-ఎల్) మాస్ లైన్ ప్రజాపంథా నివాళులు అర్పిస్తున్నది.

# డిసెంబర్ 9న ఏఐసిసి 'సెమి ఐక్య క్రిస్మస్' వేడుకలు

**● వాక్యోపదేశకులుగా అంతర్జాతీయ సువార్తికులు డాక్టర్ జాన్ వెస్లీ రానున్నారు**

**● సెమీ క్రిస్మస్ సంబరాలను విజయవంతం చేయండి**

**● ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు రెవ. పి ఏనోష్ కుమార్**



**కల్లూరు, నవంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్) :** డిసెంబర్ 9న కల్లూరు మున్సిపాలిటీ కేంద్రంలోని లక్కినేని వారి గ్రౌండ్స్ నందు జరిగే 'సెమీ ఐక్య క్రిస్మస్' వేడుకలను విజయవంతం చేయాలని ఏఐసీసీ రాష్ట్ర అధ్యక్షులు రెవరెండ్ పి ఏనోష్ కుమార్ క్రైస్తవులకు, క్రైస్తవేతరులకు పిలుపునిచ్చారు. సోమవారం ఏఐసీసీ మండల అధ్యక్షులు రెవరెండ్ టీ ఎబినేజర్ అధ్యక్షతన టీజీఎం వర్షిప్ సెంటర్ నందు ఏర్పాటుచేసిన సెమీ ఐక్య క్రిస్మస్ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని పోస్టర్ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించాలంటే క్రైస్తవులు ఐక్యంగా ఉండాలని సూచించారు. పరిశుద్ధ గ్రంథం బైబిల్ నందు వ్రాయబడిన విధంగా మానవాళిని రక్షించేందుకు జన్మించి, శిలువ వేయబడిన ఏసుక్రీస్తు జన్మ రహస్యం ప్రతి ఒక్కరికి తెలియాల్సిన అవసరం ఉందన్నారు. మనిషి జీవన శైలిలో కొరవడుతున్న ప్రేమ, శాంతి, సమాధానం ఆవశ్యకతను ఐక్య క్రిస్మస్ వేడుకల్లో అవగాహన కల్పిస్తారని, ప్రతి ఒక్కరూ ఐక్య క్రిస్మస్ వేడుకలలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులుగా జాన్ 'వెస్లీ ఇంటర్నేషనల్ మినిస్ట్రీస్' అంతర్జాతీయ సువార్తికులు డాక్టర్ జాన్ వెస్లీ వాక్య సందేశాన్ని అందించనున్నారని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రేయర్ సెల్ జిల్లా అధ్యక్షులు రెవరెండ్ టి నిర్మల్ కుమార్, మీడియా సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజ్, నియోజకవర్గ కన్వీనర్ కెనడి రాజు, ఒనేసిము, దయాకర్, జాన్ పరంజ్యోతి, సంజీవరావు, జీవన్ కుమార్, పిడి దాస్, రాజశేఖర్, థామస్, లూకా, మోజేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాకవి అందెశ్రీకి నివాళులు అర్పించిన ప్రజావాణి స్వచ్ఛంద సంఘం నాయకులు



**ఉప్పల్ నవంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజా కవి అందె శ్రీ మన మధ్య ఇకలేరు అన్న వార్త ఎంతగానో కలిసి వేసిందని తెలంగాణ ఉద్యమ సమయంలో అతను రాసిన పాటలు తెలంగాణ ఉద్యమానికి ఎంతో ఊపిరి పోసిందని ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఎర్రం శ్రీనివాసులు అన్నారు. గుండెపోటుతో మరణించిన ప్రజాకవి అందెశ్రీ కి ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రామంతాపూర్ రాజేంద్రనగర్ లో ఆయన ఫోటోకు పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎర్రం శ్రీనివాసులు మాట్లాడుతూ చదువు లేనటువంటి అందెశ్రీ గొర్రెల కాపరిగా తాపీ మేస్త్రిరి గా జీవనం కొనసాగించారు.ఆయన అనేక రకాలుగా అధ్యయనం చేస్తూ ప్రజాకవిగా మన్ననలు పొందారు .ఆయన రాసిన పాటలు ప్రజలను చైతన్యవంతం చేశాయి, మర్చిపోయినటువంటి సాహితీవేత్త అతనిని గుర్తించి రాష్ట్రప్రభుత్వం దాశరథి అవార్డు ,సుద్దాల హనుమంతుజానకమ్మ అవార్డు, అంతేకాకుండా ఆయన రాసినటువంటి గీతం జయ జయహే తెలంగాణ జననీ కేతనం పాటను తెలంగాణ జాతీయగీతం గా గుర్తించారు.ఆయన రాసినటువంటి పాటలో మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు పాట ప్రజాధరణకు నోచుకోని సమాజంలో ఎప్పుడూ మనకు గుర్తొస్తుండే లాగా ఆయన జీవితం కొనసాగింది, ఆయన మరణం ప్రజలకు ప్రజా కవులకు సాహితీవేత్తలకు గాయకులకు తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి విజయ్ కుమార్,కిరణ్,ఈ రాజ్ కృష్ణ ,కుమారస్వామి, ఒంపు లక్ష్మయ్య,నామాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**వ్యతిరేక వార్తల పై చర్యలను వెంటనే చేపట్టాలి**

**ధాన్యం, పత్తి, మొక్కజొన్న సేకరణ సజావుగా జరగాలి**

**వ్యతిరేక వార్తలు, గ్రీవెన్స్ పరిష్కారం, ధాన్య సేకరణ, వసతి గృహాల సందర్శన, ఎవ్రీ చైల్డ్ రీడ్స్, రెండు పడక గదుల ఇళ్ల కేటాయింపులపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ప్రాధాన్యత కార్యక్రమాల అమలుపై అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, దినపత్రికలలో ప్రచురితమవుతున్న వ్యతిరేక వార్తలకు సంబంధిత అధికారులు తీసుకున్న చర్యలపై నివేదికలు సమర్పించాలన్నారు. 83 వ్యతిరేక వార్తలకు వివిధ శాఖల నుండి తీసుకున్న చర్యల నివేదికలు రావాల్సి ఉందని, వారాంతంలోగా నివేదిక సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణికి సంబంధించి వివిధ శాఖలకు సంబంధించి, ప్రజల నుండి 201 దరఖాస్తులకు పరిష్కారం పెండింగ్ లో ఉన్నాయని, యుద్ధప్రాతిపదికన వచ్చే శనివారంలోగా దరఖాస్తుల పరిష్కారం చేయాలని కలెక్టర్ అన్నారు.మంత్రుల నుండి ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి వివిధ శాఖల నుండి 152 దరఖాస్తులకు గాను, 21 దరఖాస్తులకు చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ అన్నారు. నిబంధనల మేరకు దరఖాస్తుల పరిష్కారం చేయాలని, ప్రభుత్వానికి పరిష్కారం కోసం నివేదించాల్సి ఉంటే నివేదించాలని, పరిష్కారం కాని వాటిని కారణం తెలుపుతూ తిరస్కరించాలని అన్నారు. సీఎం ప్రజావాణి కి సంబంధించి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలన్నారు. పరిష్కారం సహేతుకంగా, న్యాయబద్ధంగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. అధికారులు, సిబ్బంది హాజరు వారం వారం సమీక్ష చేయాలని జిల్లా రెవెన్యూ అధికారిణి ని కలెక్టర్ ఆదేశించారు. రోజువారీ హాజరును గ్రూప్ లో పోస్ట్ చేస్తూ, హాజరు శాతంను సమీక్షించాలన్నారు. ధాన్యం, పత్తి, మొక్కజొన్న కొనుగోలు ను మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అన్నారు. ప్రత్యేక అధికారులు ప్రతి శుక్రవారం ధాన్య కొనుగోలు కేంద్రాలను సందర్శించి, నిబంధనల మేరకు, కొనుగోలు ప్రక్రియ సజావుగా జరుగుతున్నది పర్యవేక్షించాలన్నారు. సమస్యలు ఉంటే, అక్కడికక్కడే పరిష్కరించాలని, పరిష్కారం కానిచో వెంటనే దృష్టికి తేవాలని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక అధికారులు తమ సందర్శనలో ఎంత మేర ధాన్యం కొనుగోలు చేసింది, ఎంత మేర రవాణా చేసింది, ఎంత మేర మిల్లర్లు దిగుబడి చేసుకుంది, ఎంతమేర ట్యాబ్ ఎంట్రీ ఎంత మేర జరిగింది పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రత్యేక అధికారుల తనిఖీకి సంబంధించి చెక్ లిస్ట్ రూపొందించాలన్నారు. మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ గురుకులాల, పాఠశాలల సందర్శన చేయాలన్నారు. అధికారులు మధ్యాహ్న భోజనం అక్కడే చేయాలని భోజన నాణ్యత ను పరిశీలించాలని అన్నారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, అధికారులు ఈ దిశగా పర్యవేక్షణ చేయాలని, సమస్యలు ఉంటే దృష్టికి తేవాలని అన్నారు. భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వేగవంతం చేయాలన్నారు. పెండింగ్ ఎక్కువగా వున్న మండలాలకు సిబ్బందిని డిప్యుటేషన్ పంపి, వేగంగా పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. 1 నుండి 5వ తరగతి పిల్లల్లో పఠనా శక్తిని పెంపొందించడానికి ఎవ్రీ చైల్డ్ రీడ్ కార్యక్రమాన్ని జిల్లాలో అమలు చేస్తున్నామన్నారు. పిల్లల పురోగతిని యాప్ ద్వారా ప్రతి బుధవారం సమీక్షిస్తున్నట్లు తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు పాఠశాలల్లో ఎవ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమ అమలు, యాప్ లో ప్రతి బుధవారం నమోదుకు పర్యవేక్షించాలని, పిల్లల పురోగతిని పరిశీలించాలని అన్నారు. ఎంత మంది పిల్లలు వర్డ్, లెటర్, వాక్యం స్థాయిలో ఉన్నది పరిశీలించి, ప్రతి పిల్లవాడు వాక్యం చదివే స్థాయికి చేరుకునేలా కార్యాచరణ చేయాలన్నారు. జిల్లాలో మిగులు రెండు పడకల ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇటీవల భారీ వర్షాలకు సంబంధించి జరిగిన నష్టం నివేదికలను సంబంధిత అధికారులు వెంటనే సమర్పించాలన్నారు. ఈ సమీక్ష లో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడమే లక్ష్యం

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**పంట కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్**






**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్) :** వానాకాలం పంట సీజన్ సంబంధించి రికార్డు స్థాయిలో 80 లక్షల మెట్రిక్ టన్నుల అంచనా తో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.మంత్రి వర్యులు సోమవారం 2025 వానాకాలం పంట కొనుగోలు పై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సీఎస్ కే. రామకృష్ణరావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ ఖమ్మం నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డితో కలిసి ఈ వీసి లో పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. 1640 వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా ఓపెన్ చేయలేదని, వీటిని తక్షణమే ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల లోగా చెల్లింపులు చేస్తామని ప్రభుత్వం రైతులకు కమిట్మెంట్ ఇచ్చిందని, దీనికి అనుగుణంగా వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం అంచనా వేస్తూ అవసరమైన మేర వాహనాలు, ఇతర ఏర్పాట్లు సిద్ధం చేయాలని అన్నారు. దేశం చరిత్ర లోనే మొదటిసారి 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఒకే సీజన్ లో కొనుగోలు చేస్తున్నామని మంత్రి అన్నారు. ధాన్యం కొనుగోలు సంబంధించి పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటికప్పుడు రిజెండర్ జారీ చేయాలని మంత్రి తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్ఫాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, ప్యాడి క్లీనర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ... అకాల వర్షాల కారణంగా లక్ష 10 వేల ఎకరాల పంట నష్టం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ధాన్యం కొనుగోలు కట్టుదిట్టంగా జరుగుతూ, రైతులకు కొంత మేర ఉపశమనం లభించేలా పని చేయాలని అన్నారు. తేమ శాతం లేకపోయినా కొనుగోలు చేయాలని డిమాండ్ చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి సమాధానం రావడం లేదని అన్నారు. పత్తి, ధాన్యం పంటల ఆర బెట్టుకుని నిర్ణీత తేమశాతం వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వెళ్తే రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని మంత్రి తెలిపారు. రైతులకు సౌకర్యంగా ఉండే విధంగా సమీపంలో గల జిన్నింగ్ మిల్లు కు మ్యాప్ చేసి పత్తి పంట విక్రయం జరిగేలా చూడాలని అన్నారు.సీఎస్ కె. రామకృష్ణారావు మాట్లాడుతూ... నవంబర్ నెలలో అధికంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని, దీనికి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు సకాలంలో అందించాలని సీఎస్ తెలిపారు. వీడియో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రైతులతో పాటు కౌలు రైతులకు ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు లో ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రారంభం కావాలసిన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు పెమెంట్ త్వరితగతిన వచ్చే విధంగా యంత్రాగం పని చేయాలని ఆదేశించారు. 1.3 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ అయినట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలని అన్నారు. జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కట్టుదిట్టంగా నిర్వహించాలని, ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల వివరాలు, వారు తీసుకువచ్చిన వడ్ల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, వడ్ల తేమశాతం ఎప్పటికప్పుడు రికార్డ్ చేసి కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. మద్దతు ధరపై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని అదనపు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద పంట నష్టపోకుండా అవసరమైన టార్ఫాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు వచ్చినా అధికారులు తన దృష్టికి తీసుకొని రావాలని, ధాన్యం కొనుగోలు వివరాలు ట్యాబ్ ఎంట్రీ త్వరగా జరగాలని, రైస్ మిల్లుల, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేర హమాలీలు అందు బాటులో ఉండాలని అన్నారు. ధాన్యం కొనుగోలుకు గసంబంధించిన ప్రతిరోజు క్షేత్ర స్థాయి పురోగతి వివరాల రిపోర్టు రూపంలో అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ శ్రీలత,జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అలీమ్, అధికారులు, పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల గుండెలలో అందెశ్రీ చిరస్థాయిగా నిలిచిపోతారు

**టీజీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వర్లు, మోదుగు వేలాద్రి**

**ప్రజాకవి అందెశ్రీకి టీజీవో ఘన నివాళి**





**ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అందెశ్రీ తెలంగాణ ఉద్యమాన్ని తన రచనలు, పాటలతో ఉధృతలూగించి తెలంగాణ రాష్ట్ర సాధనలో అగ్ర భాగాన నిలిచారని అందుకే ఆయన తెలంగాణ ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచిపోతారని టీజీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వర్లు, మోదుగు వేలాద్రి లు అన్నారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ప్రజాకవి అందెశ్రీకి సోమవారం టీజీవో జిల్లా కార్యాలయంలో అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీజీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొంగర వెంకటేశ్వర్లు, మోదుగు వేలాద్రి మాట్లాడుతూ .. అందెశ్రీ అకాల మరణం నమ్మలేకుండా ఉన్నామని, వారి ఆత్మకు శాంతి కలగాలని భావోద్వేగంతో నివాళు లర్పించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన తన రచనలు, పాటల ద్వారా తెలంగాణ ఉద్యమాన్ని ఉవ్వెత్తున ముందుకు తీసుకెళ్లారని కొనియాడారు. ఒక సాధారణమైన వ్యక్తి తెలంగాణ ఉద్యమాన్ని అసాధారణమైన స్థాయికి చేరారని, అదేవిధంగా సమాజంలో అంతరించిపోతున్న మానవ విలువలపై తన గలాన్ని వినిపించారని, నిప్పుల వాగు ద్వారా తెలంగాణ సాంస్కృతిక గీతాలు, అతిపెద్ద రచనలను చేశారని గుర్తు చేశారు. అందెశ్రీ పాడిన.. జయ జయహే తెలంగాణ పాటను తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ గీతంగా గుర్తించి కోటి రూపాయల రివార్డును కూడా ప్రకటించి ఆయనను ఘనంగా సన్మానించిందని అన్నారు. అనేక అవార్డులు, డాక్టరేట్ లు వరించాయని, తెలంగాణ ప్రజల గుండెలలో అందెశ్రీ చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీజీవో అసోసియేట్ అధ్యక్షులు మల్లెల రవీంద్రప్రసాద్, గంగవరపు నరేందర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేష ప్రసాద్, ట్రెజరర్ సూరంపల్లి రాంబాబు, హౌస్ బిల్డింగ్ సొసైటీ సెక్రటరీ డాక్టర్ పి విజయ్ కుమార్, టీజీవో కార్యవర్గ సభ్యులు జీ రమేష్ బాబు, కనపర్తి వెంకటేశ్వర్లు, సతీష్, హరీష్, డాక్టర్ పుష్పరాజ్, సింహాచలం, భాస్కర్ రావు, తమ్మిశెట్టి శ్రీనివాస్ తదితరులు హాజరై ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం ప్రభుత్వ చర్యలు

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**పంట కొనుగోలు పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి**






**హన్మకొండ,నవంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్) :** 2025 వానాకాలం పంట సీజన్ సంబంధించి రికార్డు స్థాయిలో 80 లక్షల మెట్రిక్ టన్నుల అంచనా తో ధాన్యం కొనుగోలు చేస్తున్నామని రాష్ట్ర నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి సోమవారం 2025 వానాకాలం పంట కొనుగోలు పై మంత్రి తుమ్మల నాగేశ్వర రావు , సీఎస్ కే.రామ కృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 1640 వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఇంకా ఓపెన్ చేయలేదని, వీటిని తక్షణమే ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల లోగా చెల్లింపులు చేస్తామని ప్రభుత్వం రైతులకు కమిట్మెంట్ ఇచ్చిందని, దీనికి అనుగుణంగా వివరాలను ఎప్పటి కప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం అంచనా వేస్తూ అవసరమైన మేర వాహనాలు ఇతర ఏర్పాట్లు సిద్ధం చేయాలని అన్నారు. దేశం చరిత్ర లోనే మొదటి సారి 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఒకే సీజన్ లో కొనుగోలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగులు, ప్యాడి క్లీనర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా లక్ష 10 వేల ఎకరాల పంట నష్టం జరిగిందని అన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ధాన్యం కొనుగోలు కట్టుదిట్టంగా జరుగుతూ, రైతులకు కొంత మేర ఉపశమనం లభించేలా పని చేయాలని అన్నారు. తేమ శాతం లేకపోయినా కొనుగోలు చేయాలని డిమాండ్ చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి సమాధానం రావడం లేదని అన్నారు. పత్తి, ధాన్యం పంటల ఆర బెట్టుకుని నిర్ణీత తేమశాతం వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వెళ్తే రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని మంత్రి తెలిపారు. రైతులకు సౌకర్యంగా ఉండే విధంగా సమీపంలో గల జిన్నింగ్ మిల్లు కు మ్యాప్ చేసి పత్తి పంట విక్రయం జరిగేలా చూడాలని అన్నారు. సీఎస్ కె. రామ కృష్ణా రావు మాట్లాడుతూ, నవంబర్ నెలలో అధికంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని, దీనికి అనుగుణంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని, రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు సకాలంలో అందించాలని సీఎస్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుండి హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పీడీ డిఆర్డీఓ మేన శ్రీను, జిల్లా సివిల్ సప్లై అధికారి ఎండి వాజిద్ అలీ వ్యవసాయ శాఖ, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సంఘాల ప్రేమ్‌కి ఘన నివాళులు




**హన్మకొండ,నవంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ 65 వ డివిజన్ భీమారం లో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సంఘాల ప్రేమ్ కుమార్ గత పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం దశ దిన కర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఈ కార్యక్రమానికి హాజరై కీ.. శే.. ప్రేమ్ కుమార్ చిత్ర పటానికి పూలమాల వేసి ఆత్మ కి శాంతి చేకూరాలని ప్రార్ధనలు చేసి ఘన నివాళులు అర్పించారు.

# పర్యావరణ మిత్ర ఎన్జిసి యూనిట్ ఆధ్వర్యంలో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే



## భవిష్యత్తు చేతుల పరిశుభ్రత ప్రధాన లక్ష్యం

**హన్మకొండ,నవంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్) :** 66 వ డివిజన్ కేంద్రం లోని సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాల యందు పర్యావరణ మిత్ర ఎన్జిసి యూనిట్ ఆధ్వర్యం లో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే 2025 కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారాం కర్ణ మాట్లాడుతూ మన పాఠశాల యందు పర్యా వరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే నిర్వహించడం జరుగుతున్నదని 2025 సంవత్సరము చేతుల పరిశుభ్రత నినాదము: సరైన సమయంలో చేతి తొడుగులు ఎల్లప్పుడూ చేతుల పరిశుభ్రత మెరుగైన చేతుల పరి శుభ్రతకు నిజమైన మార్గం. ఆరోగ్యానికి చేతుల పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేయడం 2025 చేతుల పరిశుభ్రత థీమ్: ఆరోగ్య కరమైన ప్రారంభం ఆశాజనక భవిష్యత్తు చేతుల పరిశు భ్రత ప్రధాన లక్ష్యం: సూక్ష్మజీవుల క్రాస్ ట్రాన్స్మిషన్ ఆసుపత్రి నుండి వచ్చే ఇన్ఫెక్షన్లు మరియు వృత్తి పరమైన అంటువ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడం మొదలగు వాటిని ఈ సంవత్సరము గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే ముఖ్యాంశాలుగా పేర్కొనడం జరిగింది. చేతుల పరిశుభ్రతపై మొదటగా చెప్పిన వారు డాక్టర్ ఇగ్నోస్ సిమ్ ఎల్విస్. మొట్ట మొదటిగా గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే ని 2008 సంవత్సరంలో ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించడం జరిగినదని అప్పటినుండి సుమారు 120 మిలియన్ల పిల్లలు 70 దేశాలు ఈ హ్యాండ్ వాషింగ్ డే ప్రాముఖ్యతను గుర్తించి అంతర్జాతీయ సంస్థలను ఎన్జీవోలను పౌర సమాజాన్ని భాగస్వామ్యం చేసి పెద్దలు పిల్లలకు చేతుల పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను తెలియ జేయడం జరుగుతున్నదని తెలిపినారు. ఈ చేతుల పరిశుభ్రత ఆరోగ్యానికి అత్యంత ముఖ్యమని అనేక సూక్ష్మజీవులు వ్యాధులను నివారించడం లో చేతులు కడుక్కోవడం పాత్ర గురించి అవగాహన కల్పిస్తున్నామని తెలిపినారు. ఇప్పటివరకు ఈ చేతుల పరిశుభ్రత కార్యక్రమం ద్వారా అతిసారం న్యూమోనియా శ్వాసకోశ వ్యాధులు నాలుగోవంతు తగ్గించడం డయేరియా 23 శాతం నుండి 40% జీర్ణకోశ వ్యాధులు 29 శాతం నుండి 57 శాతం మరియు జలుబు శ్వాస కోశ వ్యాధులు 16% నుండి 21 శాతం వరకు తగ్గించడం జరిగినది. మరియు నీటితో చేతులు కడుక్కోవడం పెద్ద సమస్యగా అనిపించక పోవచ్చు కానీ అపరి శుభ్రమైన చేతుల వలన వివిధ రకాల వ్యాధులు వ్యాపిస్తాయి. సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ సి డి సి ప్రకారము ప్రతి మూడు కేసులలో ఒక డయేరియా అనారోగ్యాలు మరియు ఐదు శ్వాస కోశ ఇన్ఫెక్షన్లకు ఒకటి ఈ చేతులు శుభ్రం చేసుకోవడం ద్వారా నివారించవచ్చునని తెలిపినారు. కోవిడ్ 19 సమయంలో చేతుల శుభ్రత ప్రాముఖ్యం ప్రపంచ వ్యాప్తంగా తెలిసినదని ప్రతి గంటకు శానిటైజర్ ఉపయోగించి చేతులను శుభ్రం చేసుకోవడం జరిగినదని విద్యార్థులుగా మీరు ఈ డయేరియా శ్వాసకోశ వ్యాధుల నివారణకు భోజనానికి ముందు భోజనం తరువాత సబ్బుతో శు



భ్రంగా చేతులను కడుక్కోవాలని మన పాఠశాల యందు ప్రతి సంవత్సరము ఈ గ్లోబల్ హ్యాండ్ వాష్ డే ను నిర్వహిస్తున్నామని తెలిపినారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల క్రాఫ్ట్ డ్రాయింగ్లతో చేతుల పరిశుభ్రత పై ప్రాజెక్టులు నిర్వహించడం జరిగినది .ఈ సందర్భంగా విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు డెటాల్ సబ్బు మరియు లిక్విడ్ తో చేతులను శుభ్రం చేసుకోవడం జరిగినది. పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులు జూపాక నాగరాజు ఏ వెంకట్ వెంకటేశ్వర్లు ప్రవీణ్ రాధాకుమారి సబిహా బేగం వై అరుణ సిహెచ్ సంధ్య జి సంధ్య



సుచిత్ర సుధారాణి ప్రవళిక దేవిక సరిత భవాని పాల్గొన్నారు.

# జాతీయ కుటుంబ ప్రయోజన పథకాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలి

**పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలి.**

**చుంచు రాజేందర్ డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు!**

**హన్మకొండ,నవంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్) :**జిల్లాలో ఉన్న పట్టణ, గ్రామాలలో కుటుంబ యాజమాని మరణిస్తే తక్షణ ఆర్థిక సహాయం కింద 20 వేల ఆర్థిక సహాయం అందించే కేంద్ర ప్రభుత్వ పథకమైన జాతీయ కుటుంబ ప్రయోజన పథకాన్ని(ఎన్ ఎఫ్ బి యస్) అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడి, జిల్లాలో ఉన్న అధికారులు ఈ పథకాన్ని చిత్తశుద్ధితో అమలు చేయాలని, ప్రజలు ఈ స్కీమ్ ను సద్వినియోగం చేసుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ కోరారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం గ్రీవెన్సిలో జాయింట్ కలెక్టర్ వెంకటరెడ్డి కి డిబిఎఫ్ ఆద్వర్యంలో బాధిత కుటుంబాలతో ఎన్ ఎఫ్ బిఎస్ పథకం కొరకు దరఖాస్తులు చేయించడం జరిగింది.జిల్లాలో ఉన్న తహసీల్దారు లందరికి తమ కార్యాలయాల్లో దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా



పనిచేసే విధంగా తగు ఆదేశాలు జారీ చేయాలని వినతిపత్రం ఇస్తు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూకుటుంబ యాజమాని ఆడ, మగ ఎవరైన 18 సంవత్సరాల వయస్సు నుండి 60 సంవత్సరాల వయస్సు లోపు వారు ప్రమాదవ శాత్తు లేదా సహజంగా మరణించిన వారి కుటుంబ సభ్యులు ఈ పథకానికి అర్హులని చుంచు రాజేందర్ చెప్పారు. పేద, మధ్యతరగతి కుటుంబ యజమాని మరణిస్తే అ కుటుంబం మొత్తం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోంటారన్నారు.2017 సంవత్సరం నుండి మరణించిన వారి కుటుంబ సభ్యులు ఈ పథకానికి అర్హులన్నారు. ఈ పథకం పై ప్రజలకు ప్రభుత్వం, సామాజిక సంస్థలు అవగహన కల్పించాలని రాజేందర్ కొరారు. ఈ పథకం కోసం దరఖాస్తుతో పాటు మరణించిన కుటుంబ యజమాని మరణ ధృవీకరణ పత్రం, అధార్, కులం, అదాయం, కుటుంబ వారసత్వ సర్టిఫికేట్, ఐకెపి అధికా రుల నుండి నొ డ్యూ సర్టిఫికేట్ తీసుకొని మీ సేవ లేదా తహసీల్దారు కార్యాలయం లో దరఖాస్తు చేసుకొ వాలని కోరారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఎన్ ఎఫ్ బిఎస్ దరఖాస్తులు పెండింగ్ లో లేకుండ ఎప్పటికప్పుడు మండల తహసీల్దా రులతో మాట్లాడుతు న్నామని, బాధిత కుటుంబాలు ఈ స్కీమ్ ను పొందే విధంగా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర మహిళ నాయకురాలు బొ్ర సంపూర్ణ, జిల్లా అధ్యక్షులు కొమ్ముల కర్ణాకర్, జిల్లా ఉపాధ్యక్షురాలు బౌతు రాధ, జిల్లా నాయకులు అదేపు రమాదేవి,బి.భాగ్య, అరుణ,శ్రీనివాస్, దుర్గం సరోజన, నాయకులు సాతూరి రాజమౌళి, కుమార్, రాజేష్ పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలలో భీమారం విద్యార్థినికి ప్రథమ స్థానం



**హన్మకొండ,నవంబర్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్) :**టి సాట్ మరియు టీఎస్ జిహెచ్ఎంఎ, సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షిక జిల్లా స్థాయి వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలలో భీమారం జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబర్చారు. జిల్లా స్థాయి పోటీలు సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాక్టీసింగ్ స్కూల్, లస్కర్ బజార్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో జెడ్పీహెచ్ఎస్ భీమారం పాఠశాల పదవ తరగతి విద్యార్థిని యస్. భవ్య శ్రీ వ్యాసరచన విభాగంలో జిల్లాలో ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అలాగే వక్తృత్వ పోటీలలో ఎనిమిదవ తరగతి విద్యార్థిని వి. అక్షిత జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానం సాధించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆనందం వ్యక్తం చేసింది.విద్యార్థులను పోటీలకు సిద్ధం చేసిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు వీ. రమాదేవి మరియు గైడ్ టీచర్ చైతన్య ను ప్రధానోపాధ్యాయులు ప్రశంసించారు. ఈ విద్యార్థులు ముందుగా మండల స్థాయి పోటీలలో ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.ప్రథమ స్థానం సాధించిన భవ్యశ్రీ కు ప్రాంతీయ సంయుక్త విద్యాశాఖ సంచాలకులు (ఆర్ జె డి) కే. సత్యనారాయణ రెడ్డి మెమెంటో మరియు ప్రశంసా పత్రం అందజేసి సత్కరించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ. శ్రీనివాస మాట్లాడుతూ, "మా విద్యార్థులు రాష్ట్రస్థాయిలో కూడా అద్భుత ప్రతిభ కనబరిచి పేరు తెచ్చుకోవాలని ఆశిస్తున్నాము" అన్నారు.రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలు ఈ నెల 13వ తేదీన నిర్వహించబడనున్నాయి.

# బీహార్ నాడి ఎవరికి అనుకూలం

- **తేజస్వీ పాచిక పారేనా**
- **ప్రశాంత్ కిశోర్ ప్రభావం చూపేనా**

**పాట్నా,నవంబర్10:** మూడున్నర దశాబ్దాల క్రితం మండల్ ఉద్యమంతో ప్రభవించిన నాయకద్వయం లాలూప్రసాద్ యాదవ్, నితీశ్‌కుమార్ ల హవా దగ్గర పడుతోంది. బీహార్‌లోనూ రాజకీయాలు మారుతున్నాయి. లాలూ తనయుడు తేజ్వీ యాదవ్ సైతం రాజకీయాలను ప్రభావితం చేసే దశకు చేరుకున్నారు. ఒకప్పుడు లాలే, నితీశ్‌లు 'బ్రదర్స్ బిహారీ'గా సుప్రసిద్ధమయ్యారు. అయితే పరస్పరం పూర్తిగా భిన్నమైన వ్యక్తిత్తంవ, భిన్నమైన రాజకీయ ఆలోచనలు వారిలో ఉండేవి. తొలి జనప్రియ నాయకుడుగా అధికార అందలాలు ఎక్కిన లాలూప్రసాద్ యాదవ్ అన్నిరకాల గడ్డి కరిచారు. దీంతో భార్య రబ్రీదేవీని గద్దెపై కూచోబెట్టారు. అద్వానీని అరెస్ట్ చేసి ప్రచారంలోకి వచ్చారు. అయితే గడ్డిదాణా కేసుతో పాటు, అనేక కేసుల్లో జైలుజవీవితం గడిపి ప్రస్తుతం వయసుమీద పడడంతో ఇంటికే పరిమితం అయ్యారు. దీంతో ఇప్పుడు శారీరకంగా బలహీనుడుయ్యారు. ఎన్నికల ప్రచారంలో పాల్గొనలేక పోయారు. పార్టీ బాధ్యతలను పూర్తిగా కుమారుడు తేజస్వి యాదవ్‌కు అప్పగించారు. తేజస్వి నవతరం నాయకుడుగా యువతో మంచి ఫాలోయింగ్ దక్కించుకున్నారు. అయితే తండ్రిలో ఉన్న జన సమ్మోహన శక్తి ఈ యువనేతలో కానరాదు. అనేక ఉచిత పథకాలకు తోడు కాంగ్రెస్ కూటమిలో ఉంటూ అధికార పగ్గాలు అందుకోవాలని ఉవ్విళ్లూరుతున్నారు. 1970 దశకంలో జయప్రకాష్ నారాయణ్ నాయకత్వంలో జరిగిన విద్యార్థి యువజన ఉద్యమం నుంచి పుట్టుకు వచ్చిన నాయకుడు నితీశ్‌కుమార్. ఆయనా ఇప్పుడు వృద్దాప్య సంబంధిత అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ ఇద్దరూ ఒకప్పుడు కలసి రాజకీయాలు చేశారు. తరవాత విడివడి ఎవరి దారి వారు చూసుకున్నారు. ఇకపోతే బిహార్ ప్రజలను ఆకట్టుకోగల సమర్థ నాయకత్వం బిహార్‌లో బీజేపీకి లేదు. దీంతో ఇక్కడ బిజెపి ఒంటరిగా అధికారం దక్కించుకునే పరిస్థితి లేదు. దీంతో నితీశ్ నీడ ఎదుగుతూ వస్తోంది. భారత జాతీయ కాంగ్రెస్ బీహార్‌లో పూర్తిగా తుడిచి పెట్టుకుపోయిందనే చెప్పాలి. ఇప్పుడు ఈ పార్టీ దాదాపు అచేతన స్థితిలో ఉన్నది. ఇక యువ నాయకుడు ప్రశాంత్ కిశోర్ బిహారీలను విశేషంగా ఆకట్టుకుంటున్నారు. జన్ సురాజ్ పార్టీతో ఈ వ్యూహకర్త ఎలాంటి అలజడి సష్టిస్తారా అన్నది చూడాలి. అయితే కులమే నిర్ణయాత్మక అంశంగా ఉన్న బిహార్ రాజకీయాలలో ఈ యువనేత



జయపతాక ఎగురవేయగలడా సంప్రదాయ అధికార నిర్మాణాలు, సామాజిక నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే ఈ కొత్త నేత బిహార్ సమాజంలో మౌలిక మార్పులు తీసుకువస్తానని వాగ్దానం చేస్తున్నారు.ప్రజా జీవితంలో నైతిక విలువలకు నిబద్ధమైన నేతగా పేరుపొందిన నితీశ్‌కుమార్ ఇప్పుడు తన రాజకీయ మనుగడను కాపాడుకోవడంపైనే దృష్టి పెట్టారు. సైద్దాంతిక విశ్వాసాల స్థానంలో అవకాశవాద రాజకీయాలు ప్రబలిపోయాయి. బిహార్‌లో సుదీర్ఘకాలంగా ముఖ్యమంత్రిగా ఉన్న నితీశ్ జోలికి ఏ విధంగానూ పోయేందుకు బీజేపీ సాహసించడంలేదు. బహిరంగంగాను, అంతర్గతంగాను సీనియర్ నాయకుడుగా ఆయన్ని గౌరవిస్తోంది. బిహార్‌లోని బీజేపీ శ్రేణుల్లో పాతకాలం నాటి అగ్రకులాల ఆధిపత్యం ఇప్పటికీ బలీయంగా ఉన్నది. 2015లో బీజేపీ బిహార్ అసెంబ్లీ ఎన్నికలలో సొంతంగా అన్ని స్థానాలకూ పోటీ చేసింది. మోదీ హవా ఉధృతంగా ఉన్న ఆ కాలంలో కూడా బీజేపీ చెప్పుకోదగ్గ ఫలితాలు సాధించలేకపోయింది. 2024 సార్వత్రక ఎన్నికలలో సొంతంగా మెజారిటీ సాధించలేకపోవడంతో నితీశ్‌కుమార్‌ను బీజేపీ ఏమీ చేయలేకపోతోంది. సంకీర్ణ రాజకీయ ధర్మాన్ని అనుసరిస్తోంది. తనకు మద్దతు నిచ్చిన ప్రతి పార్టీ పట్ల సానుకూల వైఖరితో వ్యవహరించడాన్ని బీజేపీ అలవరచుకున్నది. 2029 సార్వత్రక ఎన్నికలకు ఇంకా వ్యవధి ఉన్నప్పటికీ ప్రస్తుత దశలో నితీశ్‌ను తొలగించడం శ్రేయస్కరం కాదని బీజేపీ భావిస్తోంది. మొత్తంగా ఇప్పుడు త్రిముఖ పోటీ జరుగుతోంది. మంగళవారం తుదిదశ ఎన్నికలు జరుగున్నాయి. ప్రజలు ఎవరిని ఆదరిస్తారో..ఎవరిని తిరస్కరిస్తారో 14న తేలనుంది.

# దక్షిణాఫ్రికాలు జి20 సదస్సు బహిష్కరణ

- **అమెరికా ప్రకటనపై మండిపడ్డ సౌతాఫ్రికా ప్రభుత్వం**



**వాషింగ్టన్,నవంబర్10:** దక్షిణా ఫ్రికాలో నిర్వహించనున్న జీ20 సదస్సును బహిష్కరిస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించడం సంచలనంగా మారింది. అమెరికా తరఫున ఒక్క అధికారి కూడా జీ20 సదస్సుకు హాజరు కాబోరని ట్రంప్ ప్రకటించడంపై దక్షిణాఫ్రికా ప్రభుత్వం మండిపడింది. ట్రంప్, అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో చేసిన విమర్శలపై దక్షిణాఫ్రికా ప్రభుత్వం, పాలక పార్టీ ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేశాయి. 'అమెరికా నాయకులు చేసిన ప్రకటనలు పూర్తిగా అవాస్తవాలు. వారిది సామ్రాజ్యవాద జోక్యం. దక్షిణాఫ్రికాలో జాతి వివక్ష లేదు. వర్ణవివక్ష సృష్టించిన అసమతుల్యతలను పరిష్కరించడానికే దక్షిణాఫ్రికా చట్టాలు పని చేస్తాయి. సామ్రాజ్యవాద సరసాలను మేము సరదాగా తీసుకోము. అమెరికా పాల్గొనకపోయినా సమ్మిట్ కొనసాగుతుంది. ట్రంప్ వాదనలు, కట్టుకథలను మేము తిరస్కరిస్తున్నాము. మా సార్వభౌమాధికారం పట్ల ట్రంప్ యంత్రాంగానికి ఎలాంటి గౌరవమూ లేదు. వారు మమ్మల్ని అమెరికా ఉపదేశం అని భావిస్తున్నారు' అంటూ ఏఎన్‌సీ సెక్రటరీ జనరల్ ఫికిలే ముబాలులా విమర్శించారు. క్షిణాఫ్రికా ప్రభుత్వం శ్వేత జాతి రైతులతో క్రూరంగా వ్యవహరిస్తోందని ఆరోపించిన ట్రంప్ జీ20 శిఖరాగ్ర సమావేశాన్ని బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు . నవంబర్ 22-23 తేదీల్లో దక్షిణాఫ్రికా వేదికగా ఈ సదస్సు జరగబోతోంది. ఆఫ్రికానెర్ కమ్యూనిటీ (దక్షిణాఫ్రికాలోని శ్వేతజాతి రైతులు)పై హింస, దాడులు, భూములు, పొలాల స్వాధీనం చేసుకోవడం వంటి చర్యలకు పాల్పడుతున్న వారికి దక్షిణాఫ్రికా ప్రభుత్వం మద్దతు ఇస్తోందని ట్రంప్ ఆరోపించారు. అలాంటి దేశంలో జీ20 సదస్సు జరగడం అవమానకరమని, ఆ సదస్సుకు అమెరికా తరఫు నుంచి ఎవరూ హాజరుకాబోరని ట్రంప్ స్పష్టం చేశారు.

# 14నుండి టెస్ట్ సిరీస్ ప్రారంభం

● భారత్- దక్షిణాఫ్రికా మధ్య రెండు టెస్టులు

● తిరిగి జట్టులోకి రానున్న రిషబ్ పంత్



దక్షిణాఫ్రికా జట్టు భారతదేశ పర్యటనకు వస్తోంది. ఈ టూర్‌లో భారత్, దక్షిణాఫ్రికా మధ్య 2 టెస్టులు, 3 వన్డేలు, 5 టీ20 మ్యాచ్‌ల సిరీస్ ఆడనున్నారు. దక్షిణాఫ్రికా, భారత్ సిరీస్ శుక్రవారం, నవంబర్ 14 నుంచి ప్రారంభం కానుంది. ఇరు జట్ల మధ్య తొలి టెస్ట్ మ్యాచ్ ఈ 14న ప్రారంభం కానుంది. భారత టెస్ట్ జట్టుకు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ టెస్ట్ సిరీస్‌లో గాయం నుంచి కోలుకున్న వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ తిరిగి జట్టులోకి రానున్నాడు. అంతకుముందు పంత్‌ను దక్షిణాఫ్రికా ఏతో జరిగిన మ్యాచ్‌లో భారత్ ఏ జట్టుకు కెప్టెన్‌గా నియమించారు. పంత్ చేరికతో బ్యాటింగ్ మరింత పటిష్టం కానుంది. భారత్, దక్షిణాఫ్రికా మధ్య టెస్ట్ సిరీస్ నవంబర్ 14న ప్రారంభమై నవంబర్ 26 వరకు జరుగుతుంది. మొదటి టెస్ట్ మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్, రెండో మ్యాచ్ గౌహతిలో జరగనుంది. భారత్- దక్షిణాఫ్రికా జట్ల మధ్య తొలి టెస్ట్ మ్యాచ్ నవంబర్ 14 నుంచి నవంబర్ 18 వరకు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో నిర్వహిస్తున్నారు. భారత కాలమానం ప్రకారం ఈ టెస్ట్ మ్యాచ్ ఉదయం 9:30 గంటలకు ప్రారంభమవుతుంది. ఈ టెస్ట్ సిరీస్‌లో రెండో మ్యాచ్ నవంబర్ 22 నుంచి నవంబర్ 26 వరకు గౌహతిలోని బర్సపరా స్టేడియంలో జరుగుతుంది. ఈ మ్యాచ్ భారత కాలమానం ప్రకారం ఉదయం 9 గంటలకు మొదలవుతుంది. భారత జట్టు ఓపెనింగ్ బాధ్యతలు మరోసారి యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ భుజాలపై పడనున్నాయి. ఈ ఇద్దరు బ్యాట్స్‌మెన్స్ ఇటీవల అద్భుతమైన ఫామ్‌లో ఉన్నారు. స్వదేశీ పరిస్థితులలో పరుగులు చేసిన అనుభవాన్ని కలిగి ఉన్నారు. ప్రారంభ ఇన్నింగ్స్ తర్వాత, కెప్టెన్ శుభ్‌మాన్ గిల్, సాయి సుదర్శన్, దేవ్‌దత్ పడిక్కల్, వైస్-కెప్టెన్ రిషబ్ పంత్ మిడిల్ ఆర్డర్‌కు స్థిరత్వంతోపాటు, దృఢత్వాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నారు. కోల్‌కతా స్పిన్-ఫ్రెండ్లీ పిచ్‌లను పరిగణనలోకి తీసుకుంటే, ఈ బ్యాటింగ్ లైనప్ బాగా సమతుల్యంగా పరిగణిస్తున్నారు. వీరు ప్రత్యర్థి బౌలర్లకు సవాలుగా మారవచ్చు.

# రోహిత్, కోహ్లీ స్థానాలను భర్తీ చేయవచ్చు

● ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ స్టీవ్ వా




విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల వన్డే భవిష్యత్తుపై ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ స్టీవ్ వా తీవ్రంగా స్పందించాడు. ప్రస్తుత క్రికెట్‌లో ఎవరి స్థానాన్ని అయినా భర్తీ చేయగల ఆటగాళ్లు ఉన్నారని అభిప్రాయపడ్డాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ 2027 వన్డే ప్రపంచ కప్ ఆడతారా లేదా అనేది అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీకి కూడా పెద్ద సవాలుగా మారింది. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో ఇద్దరు సీనియర్ ఆటగాళ్లు బాగా బ్యాటింగ్ చేసి, కుర్రాళ్లకు తాము గట్టిపోటీ ఇస్తామని.. వారితో పోటీపడి పరుగులు సాధించగలమని నిరూపించుకున్నారు. ముఖ్యంగా రోహిత్ శర్మ మంచి టచ్‌లో కనిపించాడు. కోహ్లీ వరుసగా రెండు మ్యాచ్‌లలో డకౌటైనా.. మూడో వన్డేలో కీలక ఇన్నింగ్స్‌తో కమ్ బ్యాక్ చేశాడు. 2 సంవత్సరాల తర్వాత జరిగే ప్రపంచ కప్‌లో ఆడేందుకు వీరి స్థానంపై ప్రపంచ వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఒక భారత జర్నలిస్ట్‌తో ఆసీస్ మాజీ కెప్టెన్ స్టీవ్ వా మాట్లాడుతూ, "ఆటగాళ్ళు బాధ్యత తీసుకోవాలి. ఎందుకంటే ఎవరూ ఈ ఆట కంటే పెద్దవారు కాదని అర్థం చేసుకోవాలి. మీరు మిమ్మల్ని ఆట కంటే ఎక్కువ అని భావించకూడదు. ఎవరైనా రోహిత్, కోహ్లీ స్థానాన్ని భర్తీ చేయవచ్చు. ఏ ఆటగాడు కూడా ఆటను తన ఇష్టం వచ్చినట్లు ముందుకు తీసుకెళ్లలేరని నేను నమ్ముతున్నాను. చివరికి, సెలక్షన్ కమిటీ ఛైర్మన్ జట్టు ప్రయోజనాల కోసం నిర్ణయం తీసుకోవాలని" కీలక వ్యాఖ్యలు చేశాడు. విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి దిగ్గజ ఆటగాళ్లను ట్రయల్స్‌లో ఉంచలేమని అజిత్ అగార్కర్ ఇప్పటికే స్పష్టం చేశారు. అయితే మీడియా నివేదికల ప్రకారం, 2027 ప్రపంచ కప్ కోసం జట్టును ఎంపిక చేయడం కేవలం ప్రదర్శన ఆధారంగానే ఉంటుందని %దీజజ×% అధికారులు చెబుతున్నారు. రోహిత్ శర్మ ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే సిరీస్‌లో 202 పరుగులు చేసి రాణించాడు. తన బ్యాటింగ్ ప్రదర్శనకుగానూ రోహిత్ ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డు కూడా అందుకున్నాడు. మరోవైపు, విరాట్ కోహ్లీ చివరి వన్డే మ్యాచ్‌లో 74 పరుగులు చేసి ఫామ్‌లోకి వచ్చినట్లు సంకేతాలు ఇచ్చాడు. ఈ ప్రదర్శన ఆధారంగా ప్రపంచ కప్‌లో ఆడేందుకు తాను కూడా రేసులో ఉన్నానని చూపించాడు. స్టీవ్ వా మాట్లాడుతూ.. "అజిత్ అగార్కర్‌తో ఆటగాళ్లకు గుడ్ రిలేషన్ ఉంటుందని నేను ఆశిస్తున్నాను. కానీ అదే సమయంలో ఆటగాళ్లతో తగినంత దూరం పాటించాలి. అనుభవజ్ఞులైన ఆటగాళ్లతో సమన్వయం చేసుకోవడం ముఖ్యమే. కానీ విరాట్ కోహ్లీ , రోహిత్ శర్మ ఏమను కుంటున్నారు. దేని ఆధారంగా జట్టు ఎంపిక జరుగుతుందనే విషయంపై ముందే క్లారిటీ ఇవ్వడం మంచిది. అనుభవానికి ప్రాధాన్యత ఇస్తారో, లేక ఆ సమయంలో ఫామ్, పరుగులు చేసే తీరును పరిగణనలోకి తీసుకుంటుందో బీసీసీఐ సెలక్షన్ కమిటీ డిసైడ్ చేసుకోవాలి. ప్రతి ఒక్కరిని రీప్లేస్ చేసే సత్తా ఉన్న యువ ఆటగాళ్లు ఉన్నారని గుర్తుంచుకోవాలని" సూచించాడు.

## సన్ రైజర్స్‌లోకి రోహిత్ శర్మ..




ఐపీఎల్ 2026 సందడి మరికొన్ని రోజుల్లో మొదలుకాబో తుంది. నవంబర్ 15లోపు అన్ని ఫ్రాంచైజీలు తాము రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాను బీసీసీఐకి సమర్పించాలి. ఈ నేపథ్యంలో ముంబై ఇండియన్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు.. ఇప్పుడు తమ టాప్ ప్లేయర్లను ఎక్స్ఛేంజ్ చేసుకోబోతున్నట్లు వస్తున్న వార్తలు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. ఈ ఒప్పందం జరిగితే ఇది ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత హై ప్రొఫైల్ ట్రేడ్ అవుతుందంటున్నారు క్రీడా నిపుణులు. ముంబై ఇండియన్స్ ప్లేయర్ రోహిత్ శర్మ హైదరాబాద్కు. బదులుగా స్టార్ బ్యాట్స్‌మన్ ట్రావిస్ హెడ్ ముంబై ఇండియన్స్ కు మారబోతున్నట్లు నెట్టింట్లో వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. అయితే ఈ విషయంపై ఇప్పటికైతే రెండు ఫ్రాంచైజీలు.. ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన జారీ చేయలేదు. అయితే ఇదంతా 'ఎక్స్'లో ఇండియన్ క్రికెట్ అనే అకౌంట్ నుండి వచ్చిన పోస్ట్‌తో మొదలైంది. రోహిత్ శర్మ ఆధ్వర్యంలో ముంబై ఇండియన్స్ ఐపీఎల్‌లో ఐదుసార్లు టైటిల్స్‌ని గెలుచుకుంది. హిట్‌మ్యాన్ బ్యాటింగ్‌కు వెన్నెముక లాంటివాడు.. తనకున్న అనుభవంతో ఏ జట్టునైనా టాప్‌లో ఉంచుతాడు. రోహిత్ మరియు అభిషేక్ శర్మ కలిసి ఓపెనింగ్ చేస్తే ఐపీఎల్ రికార్డులు బద్దలవుతాయని చాలా మంది క్రికెట్ ఫ్యాన్స్ అభిప్రాయపడుతున్నారు. మరోవైపు ముంబై ఫ్యాన్స్ మాత్రం.. రోహిత్ శర్మ హైదరాబాద్ కి వెళ్తే అది తమకు పెద్ద నష్టమని బాధపడుతున్నారు. అయితే ట్రావిస్ హెడ్ కూడా చాలా దూకుడుగా ఆడగల సమర్థుడు. 2023 ప్రపంచ కప్ ఫైనల్‌లో భారత్‌పై చిరస్మరణీయ ఇన్నింగ్స్ ఆడిన హెడ్.. హైదరాబాద్ తరపున కూడా గత సీజన్‌లో బలమైన ప్రదర్శన ఇచ్చాడు. ఇక ఈ ఒప్పందం జరిగితే ట్రావిస్ హెడ్ ముంబై తదుపరి కెప్టెన్ కావొచ్చని కొంతమంది అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ ట్రేడ్ చేస్తే రోహిత్ శర్మ అనుభవం, అభిషేక్ శర్మ దూకుడు కలిపి బలమైన ఓపెనింగ్ లైనప్‌ను తయారు చేసుకోవచ్చని మరికొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఇప్పటికే ఐపీఎల్ అభిమానులు డిసెంబర్ మినీ వేలం మరియు ట్రేడ్ విండో ప్రకటనల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరి ఎక్స్ఛేంజ్ పుకార్లు నిజమవుతాయా లేదా కేవలం ఊహాలేనా అనేది త్వరలోనే తెలియనుంది. ఐపీఎల్ 2026కి ముందు ఈ డ్రామా అభిమానుల్ని మరింత ఆకట్టుకుంటోంది.

# హర్మన్‌ప్రీత్ కెప్టెన్సీ వదిలి బ్యాటింగ్, ఫీల్డింగ్‌పై దృష్టి పెట్టాలి

● మాజీ కెప్టెన్ శాంతా రంగస్వామి వివాదాస్పద వ్యాఖ్యలు




భారత మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీలో టీమిండియా చరిత్ర సృష్టించింది. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో జరిగిన ఫైనల్‌లో దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించి, తొలిసారిగా ఐసీసీ మహిళా వన్డే వరల్డ్ కప్ 2025 టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఈ విజయాన్ని యావత్ దేశం సెలబ్రేట్ చేసుకుంటున్న తరుణంలో మాజీ కెప్టెన్ శాంతా రంగస్వామి చేసిన వ్యాఖ్యలు కొత్త వివాదానికి తెర తీశాయి. హర్మన్‌ప్రీత్ కౌర్ ఇకపై కెప్టెన్సీ వదిలి తన బ్యాటింగ్, ఫీల్డింగ్‌పై దృష్టి పెట్టాలని ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. ఐసీసీ మహిళా వన్డే ప్రపంచ కప్ 2025లో భారత్ విజయం సాధించిన తరువాత దేశమంతా ఆనందంలో మునిగి తేలుతోంది. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా జట్టును అభినందించారు. ఈ ఉత్సవాల మధ్యే, భారత మాజీ కెప్టెన్ శాంతా రంగస్వామి చేసిన ఒక వ్యాఖ్య సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. హర్మన్‌ప్రీత్ కౌర్ ఇప్పుడు కెప్టెన్సీని వదిలిపెట్టి, తన బ్యాటింగ్‌పై, ఫీల్డింగ్‌పై పూర్తిగా దృష్టి సారించాలని ఆమె సూచించారు. ఈ వ్యాఖ్యలు కొత్త చర్చకు దారి తీశాయి. శాంతా రంగస్వామి వ్యాఖ్యలపై మరో మాజీ భారత కెప్టెన్ అంజుమ్ చోప్రా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎన్‌డిటివికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె తన అభిప్రాయాన్ని బలంగా వెల్లడించారు. "ప్రతి ప్రపంచ కప్ తరువాత ఇలాంటి వ్యాఖ్యలు రావడం సాధారణమైపోయింది. గత నాలుగైదు టోర్నమెంట్లు చూడండి, జట్టు ఓడిపోయినప్పుడు హర్మన్‌ను తొలగించాలని అంటారు. జట్టు గెలిచినప్పుడు కూడా హర్మన్‌ను తొలగించాలని అంటున్నారు" అని అంజుమ్ చోప్రా ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రస్తుతం టీమిండియా విజయాన్ని సెలబ్రేట్ చేసుకునే సమయం ఇది అని, ఇలాంటి మాటలతో ఆటగాళ్ల కష్టాన్ని విస్మరించకూడదని అంజుమ్ అన్నారు. అందుకే, ఈ సమయంలో తాను దీనిపై ఎటువంటి వ్యాఖ్య చేయదల్చుకోలేదని, ఎందుకంటే అది భారత విజయాన్ని పాడుచేస్తుంది అని ఆమె పేర్కొన్నారు. హర్మన్‌ప్రీత్ కౌర్, అంజుమ్ చోప్రా మధ్య కేవలం సహచర క్రీడాకారిణి/సీనియర్ సంబంధం మాత్రమే కాదు, అంతకు మించి బలమైన అనుబంధం ఉంది. ప్రపంచ కప్ గెలిచిన తర్వాత కూడా హర్మన్‌ప్రీత్ తన కెరీర్ తొలి రోజుల్లో అంజుమ్ ఇచ్చిన మద్దతును బహిరంగంగా గుర్తు చేసుకున్నారు. 2007-08లో ముంబైలో జరిగిన ఛాలెంజర్ ట్రోఫీ టోర్నమెంట్‌లో అండర్-19 ప్లేయర్‌గా ఉన్న హర్మన్‌ప్రీత్ కౌర్ ఎంత శక్తివంతంగా బంతిని కొట్టగలదో అప్పుడే తాను చూశానని అంజుమ్ గుర్తు చేసుకున్నారు. "అప్పుడే హర్మన్ ఒక ప్రత్యేకమైన ప్రతిభావంతురాలని నేను గ్రహించాను" అని ఆమె అన్నారు. "హర్మన్ మ్యాచ్ విన్నర్ కాదని నేను ఒక్క క్షణం కూడా అనుకోలేదు. అందుకే నేను ఎప్పుడూ చెబుతూనే ఉంటాను, హర్మన్ మా కెప్టెన్ అయి ఉండాలి" అని అంజుమ్ చోప్రా గట్టిగా మద్దతు పలికారు.

# రిటైన్, రిలీజ్ లిస్ట్‌లపై ఫోకస్ పెట్టిన సన్‌రైజర్స్




ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తీవ్రంగా నిరాశపర్చింది. వై నాట్ 300 అంటూ భారీ అంచనాలతో బరిలోకి దిగిన ఆరెంజ్ ఆర్మీ కనీసం ప్లే ఆఫ్స్ కూడా చేరకుండానే ఇంటి దారిపట్టింది. తమకే సాధ్యమైన విధ్వంసకర బ్యాటింగ్‌తో ఈ సీజన్‌ను ప్రారంభించిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. అనూహ్యంగా వరుస పరాజయాలతో చతికిలపడింది. చివర్లో పుంజుకొని హ్యాట్రిక్ విజయం సాధించినా టోర్నీలో ముందుడుగు వేయలేకపోయింది. మొత్తం 14 మ్యాచ్‌ల్లో 6 గెలవడంతో పాటు ఓ మ్యాచ్ రద్దవ్వడంతో 13 పాయింట్స్ సొంతం చేసుకొని 6వ స్థానంతో సరిపెట్టుకుంది. మహమ్మద్ షమీ, నితీష్ కుమార్ రెడ్డి, ఇషాన్ కిషన్, ట్రావిస్ హెడ్, ప్యాట్ కమిన్స్, జీషన్ అన్సారీలు తీవ్రంగా నిరాశపర్చారు. ముఖ్యంగా మహమ్మద్ షమీ, నితీష్ కుమార్ రెడ్డి, జీషన్ అన్సారీల వైఫల్యం సన్‌రైజర్స్ విజయవకాశాలను దెబ్బతీసింది. డిసెంబర్ చివరి వారంలో ఐపీఎల్ 2026 సీజన్‌కు సంబంధించిన మినీ వేలం జరగనుంది. నవంబర్ 15లోపు రిటైన్ చేసుకునే ఆటగాళ్ల జాబితాలను ఫ్రాంచైజీలు ప్రకటించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే ఫ్రాంచైజీలు తమ రిటైన్, రిలీజ్ లిస్ట్‌లపై ఫోకస్ పెట్టాయి. జట్టుకు భారంగా మారిన ఆటగాళ్లను వదులుకునేందుకు సిద్ధమయ్యాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్ కూడా తమకు భారంగా మారిన ఆటగాళ్లను వదిలేసే ఆటగాళ్లను వదిలేయనుంది. ముఖ్యంగా టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీతో పాటు అభినవ్ మనోహర్, జీషన్ అన్సారీ, రాహుల్ చాహర్, ఆడమ్ జంపాలను సన్‌రైజర్స్ వదులుకునే ఛాన్స్ ఉంది. ఈ ఐదుగురు ఆటగాళ్లు జట్టుకు భారంగా మారారు. రూ. 10 కోట్లు పెట్టిన కొన్న మహమ్మద్ షమీ కనీసం 10 వికెట్లు కూడా తీయలేదు. 9 మ్యాచ్‌లు ఆడి 11.23 ఎకానమీతో 6 వికెట్లు మాత్రమే తీసాడు. రూ. 3.20 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన రాహుల్ చాహర్, రూ. 2.40 కోట్లకు తీసుకున్న ఆడమ్ జంపాలు కూడా జట్టు అంచనాలను అందుకోలేకపోయారు. ఆడమ్ జంపా ఆరంభంలోనే గాయంతో ఈ సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. రెండు మ్యాచ్‌లు ఆడి రెండే వికెట్లు తీసాడు. పేలవ ఫామ్‌తో రాహుల్ చాహర్‌కు తుది జట్టులో ఎక్కువ అవకాశాలు రాలేదు. ఒకే ఒక్క మ్యాచ్ ఆడి ఒకే ఓవర్ బౌలింగ్ చేశాడు. జీషన్ అన్సారీ తన తొలి మ్యాచ్‌లోనే మూడు వికెట్లు తీసి సంచలన ప్రదర్శన కనబర్చినా.. ఆ తర్వాత ఆ జోరు కొనసాగించలేకపోయాడు. రూ.3.20 కోట్లు పెట్టి కొనుగోలు చేసిన అభినవ్ మనోహర్ కూడా తీవ్రంగా నిరాశర్చాడు. 8 మ్యాచ్‌ల్లో 12.20 స్ట్రైక్‌రేట్‌తో 61 పరుగులు చేశాడుసన్‌రైజర్స్ హైదరాబాద్ వదిలేసే ఆటగాళ్ల జాబితా:మహమ్మద్ షమీ(రూ.10 కోట్లు), రాహుల్ చాహర్(రూ.3.20 కోట్లు), ఆడమ్ జంపా(రూ.2.4 కోట్లు), జీషన్ అన్సారీ(రూ.40 లక్షలు), అభినవ్ మనోహర్(రూ.3.20 కోట్లు)సన్‌రైజర్స్ రిటైన్ చేసుకునే జాబితా ఇదే:హెన్రీచ్ క్లాసెన్(రూ. 23 కోట్లు), ప్యాట్ కమిన్స్(రూ. 18 కోట్లు), ట్రావిస్ హెడ్(రూ. 14 కోట్లు), అభిషేక్ శర్మ(రూ.14 కోట్లు), నితీష్ కుమార్ రెడ్డి(రూ.6 కోట్లు), హర్షల్ పటేల్ (రూ. 8 కోట్లు), ఇషాన్ కిషన్ (రూ. 11.25 కోట్లు), సిమర్‌జీత్ సింగ్ (రూ. 1.50 కోట్లు), అథర్వ టైడ్ (రూ.30 లక్షలు), జయదేవ్ ఉనాద్కత్(రూ.1 కోటి), కమిందు మెండీస్(రూ.75 లక్షలు), అనికేత్ వర్మ(రూ.30 లక్షలు), బ్రైడన్ కార్స్(రూ. కోటి), అనికేత్ వర్మ(రూ. 30 లక్షలు), ఇషాన్ మలింగా(రూ. 1.20 కోట్లు), సచిన్ బేబీ (రూ. 30 లక్షలు)

# కోహ్లీలాగా రోహిత్ శర్మ 600 రన్స్ చేయలేదు


● టీమ్ఇండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్

ఐపీఎల్ ప్రారంభానికి ఇంకా నాలుగైదు నెలల సమయం ఉన్నా ఇప్పట్నుంచే చర్చ మొదలైంది. ప్లేయర్ల ట్రేడింగ్, రిటెన్షన్, మినీ వేలం అంటూ సోషల్ మీడియాలో చర్చంతా ఐపీఎల్ గురించే నడుస్తోంది. ఏయే ప్లేయర్లు ట్రేడ్ అవుతారు ఏయే జట్లలో ఎలాంటి మార్పులు ఉంటాయో అనేది పక్కనపెడిదే, తాజాగా టీమ్ఇండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్, స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మపై కీలక కామెంట్స్ చేశాడు. 600- 700 పరుగులు కొట్టలేదు!18ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో రోహిత్ శర్మ ఏ సీజన్‌లోనూ 600ం పరుగులు చేయలేదని కైఫ్ తన యూట్యూబ్ ఛానెల్‌లో అన్నాడు. ఐపీఎల్‌లో అతడి కెప్టెన్సీకి, అనుభవానికి మార్కులు ఇవ్వొచ్చు. కానీ, విరాట్ కోహ్లీలాగా బ్యాటర్‌గా మాత్రం పెద్దగా ఇంపాక్ట్ చూపించలేదని అన్నాడు. అయితే ప్రస్తుతం రోహిత్ ఫుల్ ఫిట్‌గా ఉన్నాడని, అందుకే రానున్న సీజన్‌లో మాత్రం రోహిత్ సత్తా చాటడానికే ప్రయత్నిస్తాడని తెలిపాడు.'ఐపీఎల్‌లో రోహిత్ శర్మ ఎప్పుడు కూడా 700- 800 పరుగులు బాదలేదు. అయితే ఐపీఎల్‌లో తన అనుభవానికి, కెప్టెన్సీకి మాత్రం ఫుల్ మార్కులు ఇవ్వొచ్చు. కానీ, విరాట్ లేదా ఇతర బ్యాటర్లతో పోలిస్తే మాత్రం అతడు 600ం రన్స్ చేయలేదు. ఒక సీజన్‌లో కేవలం ఒకట్రెండు మ్యాచ్‌ల్లో రాణించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కించుకుంటాడు. రానున్న ఐపీఎల్ సీజన్ రోహిత్‌కు ఓ పరీక్ష వంటిది. అయితే ఈసారి సత్తా చాటే ఛాన్స్ ఉంది. ఇప్పుడు రోహిత్ పరుగులు సాధించాలన్న ఆకలితో ఉన్నాడు. అందుకు తగ్గట్లే బరువు తగ్గి ఫిట్‌గా కనిపిస్తున్నాడు. ఈసారి పక్కా 600ం రన్స్ చేయాలని భావిస్తుంటాడు' అని కైఫ్ పేర్కొన్నాడు. కాగా, 2008 నుంచి రోహిత్ ప్రతీ ఐపీఎల్ సీజన్‌లో పాల్గొన్నాడు. ఇప్పటిదాకా 267 ఇన్నింగ్స్‌ల్లో 7046 పరుగులు చేశాడు. ఇందులో రెండు సెంచరీలు, 47 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. రోహిత్ 2013లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చాడు. ఆ సీజన్‌లో 19 మ్యాచ్‌ల్లో 538 రన్స్ చేశాడు. అతడి ఐపీఎల్ కెరీర్‌లో ఎక్కువ పరుగులు నమోదు చేసింది ఆ సీజన్‌లోనే. ఆ తర్వాత ఎప్పుడు కూడా 500 మార్క్ అందుకోలేదు. అలాగే ముంబయి ఇండియన్స్ జట్టుకు పేసర్ జస్ప్రీత్ బుమ్రానే కీలకం అని అన్నాడు. అతడు లేకపోతే జట్టు ఇబ్బంది పడుతుందని, బుమ్రా లేని లోటు 2025 ఐపీఎల్‌లో స్పష్టంగా కనిపించిందని తెలిపాడు. 'బుమ్రా ఎన్ని మ్యాచ్‌లు ఆడగలడు అనేది ముంబయికి అతిపెద్ద సమస్య. అతడు అన్ని మ్యాచ్‌లు ఆడితే అది వేరు. 2025 చూసినట్లైతే, సీజన్ ఆరంభంలో బుమ్రా లేడు. అప్పుడు జట్టు వరుస ఓటములు ఎదుర్కొంది. అతడు వచ్చిన తర్వాత మాత్రం వరుసగా ఆరేడు మ్యాచ్‌ల్లో నెగ్గింది. తేడా స్పష్టంగా కనిపిస్తుంది. అతడు ముంబయికి అత్యంత కీలకమైన ఆటగాడు' అని కైఫ్ వ్యాఖ్యానించాడు. కాగా, ఈ డిసెంబర్‌లో ఢిల్లీ వేదికగా మినీ వేలం జరిగే అవకాశం ఉంది.

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఆతిథ్యం ఎలా ఉంటుందో అభిమానులు, మూవీ లవర్స్‌కు ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇప్పటికే చాలా మంది సెలబ్రిటీలు ప్రభాస్ ఇంటి భోజనం ఎంత ప్రత్యేకమో పలు సందర్భాల్లో షేర్ చేసుకున్నారు. ప్రభాస్ ఆతిథ్యాన్ని స్వీకరించిన వారిలో తాజాగా అతడి కోస్టార్ ఇమాన్వీ కూడా చేరిపోయింది. ప్రభాస్, ఇమాన్వీ కాంబినేషన్‌లో ఫౌజీ సినిమా వస్తోన్న విషయం తెలిసిందే.
ఫౌజీ మూవీ షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో కొనసాగుతోంది. షూటింగ్ బ్రేక్ టైంలో ఇమాన్వీ ప్రభాస్ ఇంట్లో పసందైన భోజనాన్ని రుచి చూసింది. సర్‌ప్రైజింగ్‌గా, సంతోషంగా అనిపించింది.. మీ ఆతిథ్యానికి నా మనస్సు, పొట్ట నిండుగా మారిపోయాయి. ప్రభాస్ గారు మీ ఆతిథ్యానికి ధన్యవాదాలు.. అంటూ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసింది ఇమాన్వీ. ఇప్పుడీ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. హను రాఘవపూడి డైరెక్ట్ చేస్తున్న ఫౌజీ చిత్రంలో శాండల్ వుడ్ భామ, సింగర్ చైత్ర జే అచర్ కీలక పాత్రలో నటిస్తోంది. పీరియాడిక్ యాక్షన్ రొమాంటిక్ డ్రామా వస్తోన్న ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నారు. మేకర్స్ ఈ చిత్రాన్ని 2026 ఆగస్టులో విడుదల చేసేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారు. ప్రభాస్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. మారుతి డైరెక్షన్‌లో రాజాసాబ్ చేస్తున్నాడు. దీంతోపాటు సలార్ 2, కల్కి 2, స్పిరిట్ చిత్రాలు ట్రాక్‌పై ఉన్నాయి.



# మీ ఆతిథ్యం అదుర్స్..
## ప్రభాస్‌కు ఇమాన్వీ కితాబు




# రవితేజ కొత్త సినిమా పోస్టర్ ఔట్


మాస్ మహారాజా రవితేజ, కిషోర్ తిరుమల దర్శకత్వంలో ఆర్76 తెరకెక్కుతున్నసంగతి తెలిసిందే. సుధాకర్ చెరుకూరి భారీగా ఈ సినిమాను ప్లాన్ చేసారు. ఇందులో రవితేజ సరసన ఆషికా రంగనాథ్ కథానాయికగా నటిస్తోంది. ఈ సినిమాకి 'భర్త మహాశయులారా' టైటిల్ అనుకుంటున్నట్లు సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అవుతున్నాయి. అయితే సోమవారం ఈ సినిమా టైటిల్ విడుదల చేయడానికి టైం ఫిక్స్ చేశారు మేకర్స్. ఈ లోపే టైటిల్ సగం చెప్పి చెప్పకుండా పోస్టర్స్ లీక్ చేసారు. టైటిల్ చూస్తే.. మొత్తానికి 'భర్త మహాశయులారా' టైటిల్నే ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. తాజాగా ఓ పాట కోసం ప్రత్యేకమైన సెట్ వేశారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీలో రూపొందుతున్న అదిరిపోయే డ్యాన్స్ నంబర్ చిత్రీకరిస్తున్నారు. ఎమోషనల్ కథలతో అలరించే దర్శకుడు కిశోర్ తిరుమల ఈ చిత్రాన్ని అన్ని వర్గాల ప్రేక్షకుల ఆకట్టుకునేలా రూపొందిస్తున్నారు. ఈ సినిమాకి సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రఫీ ప్రసాద్ మూరెళ్ళ. నేషనల్ అవార్డు గ్రహీత శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్. ఏఎస్ ప్రకాష్ ఆర్ట్ డైరెక్టర్.

# యువ హీరో శర్వానంద్ తాజా చిత్రం బైకర్




అభిలాష్ రెడ్డి దర్శకత్వంలో టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ నటిస్తున్న చిత్రం బైకర్. ఈ చిత్రంలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మీరు బైకర్ స్పీడ్ ఎలా ఉందో చూశారు. ఇక ఇప్పుడు హ్యాపీ మెలోడీ టైం వచ్చేసిందంటూ.. ఫస్ట్ సింగిల్ ప్రోమో అప్‌డేట్ లుక్ విడుదల చేశారు. హెల్మెట్ పెట్టుకున్న హీరోయిన్‌తో రొమాంటిక్ మూడ్‌లో ఉన్న శర్వానంద్ స్టిల్ సాంగ్‌పై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ పాట ప్రోమోను నవంబర్ 11న లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు. గిబ్రాన్ మ్యాజికల్ ఆల్బమ్‌ను రెడీ చేస్తున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. ఇప్పటికే విడుదల చేసిన గ్లింప్స్.. ఇక్కడ ప్రతీ బైకర్‌కు ఓ కథ ఉంటుంది. సమయంతో పోరాడే కథ.. చావుకు ఎదురెళ్లే కథ.. అంటూ సాగే వాయిస్‌తో ఓవర్‌తో మొదలైన గ్లింప్స్ బైక్ రేసుతో సాగుతుంది. ఏం జరిగినా పట్టువదలని మొండోళ్ల కథ అంటూ బైక్ రేసింగ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేస్తుంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుంది.. గూస్‌బంప్స్ తెప్పించే అడ్వెంచరస్ రైడ్‌కు సిద్దంగా ఉండండి.. అంటూ శర్వానంద్ టీం ఇప్పటికే బైకర్ సినిమాపై అంచనాలు భారీగా పెంచేస్తుంది. ఈ సినిమాను యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో వంశీ కృష్ణారెడ్డి, ఉప్పలపాటి ప్రమోద్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. బైకర్‌లో డాక్టర్ రాజశేఖర్ శర్వానంద్ తండ్రి పాత్రలో కనిపించనుండగా బ్రహ్మాజి, అతుల్ కులకర్ణి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి గిబ్రాన్ సంగీతం అందిస్తున్నాడు.


## ప్రేమంటే మూవీ నుంచి పెళ్లి షురూ పాట విడుదల




ప్రియదర్శి, ఆనంది జంటగా తెరకెక్కిన చిత్రం 'ప్రేమంటే' శ్రీ వేంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్‌పీ బేనర్‌పై పుస్కూర్ రామ్‌మోహన్ రావు, జాన్వీ నారంగ్ నిర్మించారు. రానా దగ్గుబాటి సమర్పిస్తున్నారు. ఈనెల 21న విడుదలవుతోంది. ఈ సందర్భంగా ఈ చిత్రం నుంచి పెళ్లి పాట 'పెళ్లి షురూ'ను హీరోయిన్ శ్రీలీల చేతుల మీదుగా విడుదల చేశారు.వివాహ వేడుకల ఉత్సాహాన్ని, సంబరాన్ని తెలిపేలా ఉన్న ఈ పాటను శ్రీమణి రాశారు. దీపక్ బ్లూ, శ్రేయా ఘోషల్ ఆలపించగా, లియోన్ జేమ్స్ సంగీతం అందించారు. ఈ పాట నూతన జంట భావోద్వేగాలను అందంగా ఆవిష్కరిస్తుందని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి ఎడిటర్: రాఘవేంద్ర తిరుణ్, సినిమాటోగ్రఫీ: విశ్వనాథ్ రెడ్డి.

# దుమ్మురేపుతున్న చిరు, చరణ్‌లు

## తండ్రీకొడుకుల పోటాపోటీ పాటల డ్యాన్స్‌లు





ఒకప్పుడు హీరోల మధ్య పోటీ ఉండేది. ఒక హీరో చేసిన కథ, పాట, ÷ట్ హిట్టయితే అలాంటిదే తమ హీరో కూడా చేయాలని అభిమానులు కోరుకునేవారు. అందుకు తగ్గట్టే హీరోలు, దర్శకులు ఆయా సన్నివేశాలను డిజైన్ చేసుకునేవారు. ఇప్పుడు సొంతవారి నుంచే పోటీ ఎదురవుతోంది. అటు చిరంజీవి , ఇటు రామ్‌చరణ్ తమ కొత్త చిత్రాల్లోని పాటలతో సోషల్ మీడియాను ఊపేస్తున్నారు. పోటీ మాట ఎలా ఉన్నా, మెగా అభిమానులు మాత్రం ఆనందంలో తేలియాడుతున్నారు.అనిల్ రావిపూడి దర్శకత్వంలో చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'మన శంకరవరప్రసాద్ గారు' . నయనతార కథానాయిక. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ మూవీ సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. చిత్ర ప్రచారంలో భాగంగా విడుదల చేసిన 'మీసాల పిల్ల సాంగ్ యూత్‌ను విశేషంగా ఆకట్టుకుంటోంది. భీమ్స్ సిసిరోలియో సంగీతం, ఉదిత్ నారాయణ్ గాత్రానికి చిరంజీవి గ్రేస్ తోడవడంతో ఈ పాట ట్రెండ్ అవుతోంది. ఇప్పటికే 50 మిలియన్ వ్యూస్‌తో దూసుకుపోతోంది. సాంగ్‌ను ఎంజాయ్ చేస్తూ డ్యాన్స్ చేయడంలో చిరంజీవి ఆయనకు ఆయనే సాటి. తెరపై ఆ గ్రేస్ చిరులో మాత్రమే చూడగలం. తండ్రి బాటలోనే పయనిస్తూ అదరగొడుతున్నారు రామ్‌చరణ్. ఆయన కథానాయకుడి గా బుచ్చిబాబు దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'పెద్ది'. జాన్వీకపూర్ కథానాయిక. ఏఆర్ రెహమాన్ సంగీత దర్శకుడు. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ మూవీ నుంచి 'చికిరి.. చికిరి' అంటూ సాగే పాటను విడుదల చేశారు. ఇందులో చరణ్ వేసిన స్టెప్ సోషల్‌మీడియాను ఊపేస్తోంది. చిన్నా, పెద్దా వయసుతో సంబంధం లేకుండా దీన్ని రీక్రియేట్ చేసి, పంచుకుంటున్నారు. అతి తక్కువ సమయంలోనే ఈ పాట 50 మిలియన్ వ్యూస్‌ను సొంతం చేసుకోవడం గమనార్హం. వచ్చే ఏడాది మార్చి 27న 'పెద్ది ప్రేక్షకుల ముందుకురానుంది.